


PRGI Regd. No : APTEL/26/A0819

నేటిపత్రిక

# ప్రజాసీమ

జాతీయ తెలుగుదినపత్రిక



విలేకరులు కావలెను.

నిజాన్ని నిర్భయంగా ప్రచురిస్తూ
పత్రికా రంగంలో కొత్త ఒరవడిని సృష్టిస్తున్న
నేటి దినపత్రిక ప్రజాసీమ పత్రికలో పనిచేసేందుకు
నియోజకవర్గ ఇన్‌చార్జులు,
మండల విలేకరులు కావలెను

సంప్రదించవలసిన నెంబర్లు
8074596109, 9676747256



ప్రచురణ : వైయస్ఆర్ కడప జిల్లా | సంపుటి : 01 | సంచిక: 43 | గురువారం 21, మే 2026 | పేజీలు : 08 | వెల: 02

Circulated At YSR Kadapa, Annamayya, Vijayawada, Tirupathi, Chittor, Kurnool, Nandyal, Ananthapur, Puttaparthi, SPSR Nellore, VIshakapatnam, East Godavari, West Godavari


## అవినీతిపరుల వేటే

# ఆదాయ వనరు



- అవినీతి అధికారిపై సమాచారం ఇస్తే లక్ష బహుమతి ఇస్తానన్న తమిళనాడు సీఎం
- అక్రమ ఆస్తుల స్వాధీనమైతే ఖజానాకు లక్ష్మీ కళ
- అక్రమ సంపాదన మార్గాన్ని అడ్డుకుంటే ప్రభుత్వానికి మిగులు
- ఆఫీసులచుట్టూ తిరిగి తిరిగి లెక్క పోగొట్టుకున్న బాధితులు ఇలా రికవరీ చేసుకోవచ్చు
- ఏపీలో అయితే అప్పులు తీరి మిగుల్లోకి వచ్చేస్తాము
- పన్నులు పెంచాల్సిన పనే లేదు

తమిళనాడులో రాజకీయంగా వేగంగా ఎదుగుతున్న నటుడు, నాయకుడు, ముఖ్యమంత్రి విజయ్ తలపతి అవినీతిపై చేసిన వ్యాఖ్య ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారుతోంది. "అవినీతి అధికారిని పట్టిస్తే లక్ష రూపాయల బహుమానం ఇస్తాను" అంటూ ప్రజలను నేరుగా అవినీతి వ్యతిరేక యుద్ధంలోకి దింపే ప్రయత్నం చేయడం రాజకీయంగా మాత్రమే కాదు, పరిపాలనా పరంగానూ పెద్ద సంచలనంగా మారే అవకాశం కనిపిస్తోంది. ఎందుకంటే భారతదేశంలో ప్రభుత్వానికి పెద్ద నష్టం ఆదాయం లేకపోవడం వల్ల కాదని, అవినీతి వల్లే జరుగుతోందని అనేక నివేదికలు సంవత్సరాలుగా చెబుతూనే ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఒక ప్రభుత్వం అవినీతి పరులను పట్టిస్తే నగదు బహుమతి అనే వ్యవస్థను సమర్థవంతంగా అమలు చేస్తే అది కేవలం కొందరు అధికారుల అరెస్టులతో ఆగిపోదు. ప్రభుత్వ ఖజానాలోకి తిరిగి వచ్చే డబ్బు పరిమాణం లక్షల కోట్ల స్థాయికి చేరవచ్చని ఆర్థిక నిపుణులు భావిస్తున్నారు.

**ఆకేపాటి శివశంకర్ రెడ్డి**

ప్రభుత్వాలు ఆదాయం కోసం ప్రజల జేబుల వైపు చూస్తున్నాయి. కానీ ప్రజల జేబులు ఖాళీ చేసిన అవినీతి వ్యవస్థ వైపు ఎప్పుడూ చూడలేదు. ఒక నిజాయితీగల ప్రభుత్వం అవినీతి వేటను ఆదాయ వనరుగా మార్చగలిగితే అది కేవలం పరిపాలనా సంస్కరణే కాదు, అది ప్రజల కోపాన్ని ప్రజాధనంగా మార్చిన చరిత్ర అవుతుంది. ఇదంతా లోతుగా స్టడీ చేశాకే తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ తలపతి అవినీతి అధికారిపై సమాచారం ఇస్తే లక్ష రూపాయల బహుమతి ఇస్తామని ప్రకటించి ఉంటాడు అనిపిస్తోంది. ఇది కేవలం రాజకీయ ప్రకటన కాదు. అది పరిపాలనా దిశ మార్చే ఆలోచన. ఎందుకంటే అవినీతి వ్యవస్థను కూల్చాలంటే ఇంటెలిజెన్స్ నెట్‌వర్క్‌గా ప్రజలను ఉపయోగించడమే పర్ఫెక్ట్‌గా ఉంటుంది. ప్రభుత్వాలకు డబ్బు కావాలంటే సాధారణంగా పన్నులు పెంచడం, ఛార్జీలు పెంచడం, అప్పులు చేయడం అనే మూడు మార్గాలే కనిపిస్తాయి. కానీ అసలు సిసలైన, అత్యంత సులువైన మార్గా అవినీతి వేట గురించి ఎవరూ బహిరంగంగా మాట్లాడరు. ఒక అవినీతి అధికారిని పట్టుకుంటే ప్రభుత్వం ద్వారా దోచుకున్న ప్రజాధనం తిరిగి ఖజానాకు చేరుతుంది, ఖజానాకు నష్టం కలగకుండానూ ఉంటుంది. ఆదాయం వస్తుంది, ఖర్చూ తగ్గుతుంది. ఇంత జరిగాక పాలన ఆటోమేటిగ్గా గాడిన పడుతుంది.

**ఫిర్యాదుదారునికి భయం ఉండదు**

సాధారణంగా ఒక అవినీతి అధికారిపై ఫిర్యాదు చేయాలంటే ప్రజలు భయపడతారు. "తర్వాత నన్నే ఇబ్బంది పెడతారా?", "నా పని ఆగిపోతుందా?", "సాక్ష్యాలు ఇచ్చినా ప్రయోజనం ఉంటుందా?" అనే అనుమానాలు వెంటాడుతుంటాయి. కానీ అదే ప్రభుత్వం ఫిర్యాదుదారునికి రక్షణతో పాటు నగదు ప్రోత్సాహకం కూడా ఇస్తే పరిస్థితి పూర్తిగా మారిపోతుంది. అప్పుడు ప్రజలు కేవలం బాధితులుగానే కాకుండా "సమాచార దాతలు"గా మారే అవకాశం ఉంటుంది. ఇప్పటికే ఆదాయపు పన్ను శాఖ, నార్కోటిక్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగాలు కొన్నిచోట్ల సమాచార దాతలకు రహస్య బహుమతులు ఇస్తున్నాయి. అదే మోడల్‌ను రాష్ట్ర ప్రభుత్వాలు భారీ స్థాయిలో అవినీతి నిరోధక యంత్రాంగంలోకి తీసుకొస్తే గ్రామస్థాయి నుంచి ఉన్నతస్థాయి వరకు వ్యవస్థ కదిలే అవకాశముంది.

**అవినీతి అధికారులంటే "నడిచే బంగారు గనులు"**

ఒక సాధారణ ప్రభుత్వ ఉద్యోగి జీతంతో పోలిస్తే, కొందరి వద్ద బయటపడుతున్న ఆస్తులు వందల, వేల కోట్లు ఎక్కువగా ఉంటున్నాయి. బినామీ భూములు, షెల్ కంపెనీలు, బంగారం, నగదు, ఫామ్ హౌసులు, విదేశీ పెట్టుబడులు ఇదంతా ఎవరి డబ్బు? ప్రజలదే కదా! కాబట్టి వాళ్ల డబ్బుకు వాళ్లే కాపలాగా ఉంటారు. ఒక అవినీతి అధికారిని పట్టుకుంటే అతడి దగ్గర ఉన్న అక్రమ ఆస్తులను మాత్రమే స్వాధీనం చేసుకున్నా ప్రభుత్వానికి వేల కోట్లలో ఆదాయం వస్తుంది. తెలుగు రాష్ట్రాల్లో అయితే తూతూ మంత్రంగా అమలు చేసినా లక్షల కోట్లు వస్తుంది. పన్నులు పెంచి ప్రజలపై భారం మోపి చెడ్డపేరు మూటగట్టుకోవాల్సిన అవసరం ఉండదు. లంచం ఇచ్చి పని చేయించుకోవాలి అనే మానసిక స్థితి నుంచి ఫిర్యాదు చేస్తారని అధికారే భయపడే పరిస్థితికి వ్యవస్థ మారిపోతుంది. అప్పుడు లక్ష రూపాయల బహుమతి కేవలం ఒక ప్రోత్సాహకం కాదు, ప్రభుత్వ ఖజానాను కాపాడే ఆయుధంగా కూడా మారొచ్చు.

**లంచం వెనుక కోట్ల వ్యవహారం**

ఒక రిజిస్ట్రేషన్ కోసం తీసుకున్న ?50 వేల లంచం బయటపడితే అది కేవలం ఆ డబ్బు గురించే కాదు. ఆ ఫైల్ వెనుక అక్రమ భూ బదిలీలు, తప్పుడు పత్రాలు, ప్రభుత్వ భూముల ఆక్రమణలు, పన్ను ఎగవేతలు, కోర్టు మోసాలు వంటి భారీ వ్యవస్థ బయటపడే అవకాశమూ ఉంటుంది. ఒక ఇంజనీర్ తీసుకున్న లంచం వెనుక నాసిరకం రోడ్డు ఉండొచ్చు.

ఒక రెవెన్యూ అధికారిపై వచ్చిన ఫిర్యాదు వెనుక వందల ఎకరాల భూకుంభకోణం ఉండొచ్చు. ఒక మున్సిపల్ అనుమతి వెనుక కోట్ల విలువైన అక్రమ నిర్మాణాలు ఉండొచ్చు. అంటే ప్రభుత్వం లక్ష రూపాయల బహుమానం ఇచ్చినా దాని ద్వారా నిలిచిపోయే నష్టం కోట్లు, కొన్ని సందర్భాల్లో వందల కోట్లు కావచ్చు.

**ఏపీలో అమలు చేస్తే ఖజానాలో కట్టలు మూలుగుతాయి**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయింది. ఈ పరిస్థితుల్లో పాలకులుగా ఎవరున్నా ప్రభుత్వాన్ని నడపడం ఆషామాషీ కాదు. కానీ అదే సమయంలో అక్రమ సంపాదనలు, భూదందాలు, బోగస్ బిల్లులు, నకిలీ రిజిస్ట్రేషన్లు, కమీషన్ నెట్‌వర్క్‌లు లక్షల కోట్లలో కొనసాగుతూనే ఉన్నాయి. అందువల్ల ఒక్కసారి ప్రజా ఫిర్యాదులకు రివార్డ్ సిస్టమ్ అమలు చేసి రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక అవినీతి వేట ప్రారంభించి అక్రమ ఆస్తుల గుర్తింపు,

బినామీ లావాదేవీల ట్రాకింగ్, అధికారుల ఆస్తుల సోషల్ ఆడిట్ లాంటివి చేపడితే ఏపీకి ఆదాయం కోసం ఢిల్లీ చుట్టూ తిరగాల్సిన అవసరం ఏ మాత్రమూ ఉండదు. ఖజానాలో వేల

2 లో

---

ఫర్టిలైజర్ డీలర్లు, గోడౌన్లపై

# తనిఖీలు చేపట్టండి

- ఎరువులను పక్కదారి పట్టిస్తున్న వారిపై అచ్చెన్నాయుడు ఆగ్రహం
- అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశం
- అధికారుల నిర్లక్ష్యంపై కూడా విచారణ జరపాలన్న మంత్రి



ఆంధ్రప్రదేశ్, మే 20 : ఆంధ్రప్రదేశ్‌లో రైతులకు అందాల్సిన ఎరువులను పక్కదారి పట్టిస్తూ, ఇతర వ్యవసాయేతర

2లో

---



పాకిస్థాన్, ఉగ్రవాదుల భాష

## రాహుల్ గాంధీపై బీజేపీ

# ఆగ్రహం

- మోదీ, అమిత్ షా, ఆరెస్సెస్‌పై రాహుల్ గాంధీ విమర్శలు
- ఆయన వ్యాఖ్యలు ఉగ్రభాషను పోలి ఉందన్న బీజేపీ
- ఆయన వ్యాఖ్యల వెనుక పాక్ హస్తం ఉందని ఆరోపణ

మే 20 : ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, హోం మంత్రి అమిత్ షా, ఆరెస్సెస్ సంస్థ 'దేశద్రోహులు' అని ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్తలకు చెప్పాలని కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, లోక్ సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ప్రజలకు సూచించడం తీవ్ర దుమారం రేపింది. ఆర్థిక సంక్షోభం వల్ల దేశ ప్రజలు ఇబ్బందులు పడుతుం టే ప్రధాని మాత్రం ఇటలీలో చాక్లెట్లు పంచుకుంటూ

2 లో

---



మహానాడు తీర్మానాల కమిటీ

# సమావేశం

కీలక విషయాలు వెల్లడించిన సోమిరెడ్డి

మిగతా 2లో...

# టిడిపిలో నిత్య కృషీవలుడు బండి అమర

## - సన్మానించి,శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే షాజహాన్ బాషా



మదనపల్లె (ప్రజా సీమ) : తెలుగుదేశం పార్టీ మదనపల్లె మండల బీసీ సెల్ అధ్యక్షులుగా చిప్పిలికి చెందిన బండి అమర నియమితులయ్యారు. ఈ మేరకు బుధవారం ఎమ్మెల్యేని వారి స్వగృహం నందు మండల నూతన బిసి సెల్ అధ్యక్షులు బండి అమర మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. అలాగే ఎమ్మెల్యేని శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా అమర మాట్లాడుతూ తనకు అవకాశం రావడానికి సహకారం అందించిన ఎమ్మెల్యేకి,పార్టీ నాయకులులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే షాజహాన్ బాషా స్పందిస్తూ బండి అమర బిసి నాయకుడిగా పార్టీ అభివృద్ధి కోసం క్రియాశీలకంగా సేవలు అందిస్తున్నారని కితాబునిచ్చారు. మండలంలో పార్టీని బలోపేతం చేయడంలో అమర బాధ్యతయుతంగా సేవలు అందించి అభివృద్ధి పథంలో నడిపిస్తారనే విశ్వాసం వ్యక్తం చేశారు. అనంతరం అమరని కూటమి నాయకులతో కలసి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఆర్ రెడ్డి షంషీర్,రామిశెట్టి కృష్ణ (కమలామర్రి),జేసిబి వేణు,గిరీష్ కుమార్,రాజేష్,ఖాదర్,మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి విక్రయాలపై చిన్నచౌక్ పోలీసుల ప్రత్యేక దాడులు..

## -1.600 కిలోల గంజాయి స్వాధీనం, - ముగ్గురు అరెస్ట్ -కడప డిఎస్పి బాలస్వామి రెడ్డి

కడప మే 20 (ప్రజా సీమ న్యూస్ ): వైఎస్సార్ కడప జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ షేల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు గంజాయి విక్రయాలు, అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి గంజాయి విక్రయిస్తున్న ముగ్గురు వ్యక్తులు అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి ఒక కేజీ 600 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు కడప ఇన్చార్జి డిఎస్పి బాలస్వామి రెడ్డి తెలిపారు కడప డిఎస్పీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో డిఎస్పీ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ నచ్చితే విశ్వనాధ్ ఆదేశాల మేరకు కడప డిఎస్పి పర్యవేక్షణలో బి. రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో చిన్నచౌక్ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రత్యేక దాడులు నిర్వహించినట్లు తెలిపారు. అరెస్ట్ అయిన వారిలో కమలాపురం మాధవ, అంగడివీధి ప్రాంతం, మామిళ్లపల్లి పంచాయతీ, చింతకొమ్మదిన్నె మండలం; సాకే శంకర్ అలియాస్ శివ, స్వగ్రామం మున్నా నగర్, అనంతపురం, ప్రస్తుతం ప్రకాష్ నగర్, కడప; వులవపల్లి మనోజ్ కుమార్, నిరంజన్ నగర్, ప్రకాష్ నగర్, కడప సిటీకి చెందినవారని తెలిపారు. ఈ నెల 20వ తేదీన చిన్నచౌక్ ఇన్స్పెక్టర్ రామకృష్ణారెడ్డి, సబ్ ఇన్స్పెక్టర్లు యు. ప్రతాప్ రెడ్డి, టి. హరిప్రసాద్ సిబ్బందితో కలిసి కడప పట్టణ పరిధిలోని తాడిపత్రి--తిరుపతి బైపాస్ రోడ్డులో నానాపల్లి క్రాస్ రోడ్డు సమీపంలో నిఘా నిర్వహించి గంజాయి విక్రయిస్తున్న ఈ ముగ్గురిని అదుపులోకి తీసుకుని గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వారిపై కేసు నమోదు చేసి న్యాయస్థానంలో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించినట్లు చెప్పారు. ప్రాథమిక విచారణలో నిందితులు కడప సిటీ యర్రముక్కపల్లికి చెందిన రాఘవ అనే వ్యక్తి వద్ద నుంచి గంజాయిని తీసుకుని విక్రయిస్తున్నట్లు ఒప్పుకున్నారని పోలీసులు తెలిపారు. ఈ గంజాయి అక్రమ రవాణాలో మరెవరి సంబంధాలు ఉన్నాయన్న దానిపై లోతుగా విచారణ కొనసాగుతోందన్నారు. గంజాయి విక్రయాలు, కొనుగోళు ,, నిల్వలు మరియు అక్రమ రవాణాపై పోలీసులు నిరంతర నిఘా కొనసాగిస్తున్నారని, ఇటువంటి కార్యకలాపాలలో పాల్గొనే వారిపై ఎన్‌డీపీఎస్ చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ



బాలస్వామిరెడ్డి హెచ్చరించారు. గంజాయి లేదా ఇతర మాదక ద్రవ్యాలను విక్రయించడం, కొనుగోలు చేయడం లేదా నిల్వ చేయడం చట్టరీత్యా నేరమని, ఇలాంటి కార్యకలాపాలు గమనించిన ప్రజలు వెంటనే సమీప పోలీస్ స్టేషన్ లేదా డయల్ 112కు సమాచారం ఇవ్వాలని డిఎస్పి సూచించారు. యువత మాదక ద్రవ్యాల బారిన పడకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పర్యవేక్షణతో పాటు అవగాహన కల్పించాలని కోరారు. గంజాయి వినియోగం ఆరోగ్యానికి, కుటుంబానికి, సమాజానికి హానికరమని పేర్కొన్నారు. అలాగే గంజాయి అక్రమ రవాణా లేదా విక్రయాలలో పాల్గొనే వారిపై పీడీ యాక్ట్ నమోదు చేయడం, నగర బహిష్కరణ వంటి కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. గంజాయి విక్రయిస్తున్న ముగ్గురు ముద్దాయిలను అరెస్ట్ చేసి గంజాయిని స్వాధీనం చేసుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన చిన్నచౌక్ ఇన్స్పెక్టర్ రామకృష్ణారెడ్డి, సబ్ ఇన్స్పెక్టర్లు యు. ప్రతాప్ రెడ్డి, టి. హరిప్రసాద్, స్టేషన్ సిబ్బంది వేణు, శివకుమార్, ఖాదర్ హుస్సేన్, సుధాకర్ యాదవ్, మాధవరెడ్డి, నాగరాజు మరియు ఇతర సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించినట్లు డిఎస్పి తెలిపారు.

# పాకిస్థాన్, ఉగ్రవాదుల భాష: రాహుల్ గాంధీపై బీజేపీ ఆగ్రహం

బిజీగా ఉన్నారని రాహుల్ గాంధీ ఎద్దేవా చేశారు. పొదుపు కోసం పిలుపునిచ్చిన ప్రధానియే వాటిని పాటించడం లేదని విమర్శించారు. రాహల్ గాంధీ వ్యాఖ్యలపై బీజేపీ స్పందించింది. రాహుల్ గాంధీ వాడిన భాష పాకిస్థాన్, ఆ దేశానికి మద్దతిచ్చే ఉగ్రవాదుల భాషను పోలి ఉందని బీజేపీ మండిపడింది. ఆయన వ్యాఖ్యల వెనుక పాక్ హస్తం ఉందని బీజేపీ అధికార ప్రతినిధి షెహజాద్ పూనావాలా ఆరోపించారు. అక్కడి నేతలు చెప్పినట్లుగానే రాహుల్ గాంధీ మాట్లాడుతారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధానమంత్రిని అవమానించడం అతడికి అలవాటుగా మారిందని అన్నారు. రాహుల్ గాంధీ భాష పాకిస్థాన్ నాయకుల్లా ఉందని కేంద్రమంత్రి గిరిరాజ్ సింగ్ అన్నారు. భారతదేశ ఆర్థిక వ్యవస్థ గురించి ప్రపంచానికి తెలుసని, రాహుల్ గాంధీ నుంచి ప్రశంసలు అవసరం లేదని విమర్శించారు. దేశంలో అశాంతిని రగుల్చాలని రాహుల్ గాంధీ కోరుకుంటున్నారని అన్నారు. కానీ మోదీ, అమిత్ షాలకు ప్రజలు అండగా ఉన్నారని అన్నారు. ఈ విషయాన్ని రాహుల్ గాంధీ మరిచిపోకూడదని వ్యాఖ్యానించారు. రాహుల్ గాంధీ వ్యాఖ్యలు ప్రజాస్వామ్యానికి అవమానమని బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి ప్రదీప్ భండారీ అన్నారు. ప్రధానిని అనడం ద్వారా రాహుల్ గాంధీ 140 కోట్ల మంది ప్రజలను దేశద్రోహులుగా పేర్కొన్నట్లే అన్నారు. ఆయన భాష పాకిస్థాన్, ఉగ్రవాదులను పోలి ఉందని విమర్శించారు. భారత రాజ్యాంగాన్ని కూల్చివేసే పనిని కాంగ్రెస్ చేపట్టిందని సీనియర్ బీజేపీ ఎంపీ అనురాగ్ ఠాకూర్ అన్నారు. వాస్తవానికి రాహుల్ గాంధీ ఈ రోజు ఏవైతే మాట్లాడుతున్నారో, నాడు ఎమర్జెన్సీ విధించిన ఇందిరాగాంధీకి వర్తిస్తుందని వ్యాఖ్యానించారు. అవమానకరమైన భాషను ఉపయోగించడం కాంగ్రెస్ ముఖ్య నాయకులకు అలవాటుగా మారిందని విమర్శించారు. ప్రధాని మోదీని దూషించడం, ఆరెస్సెస్‌ను దూషించడం వారికి పరిపాటిగా మారిందని అనురాగ్ ఠాకూర్ మండిపడ్డారు.

# ఫర్టిలైజర్ డీలర్లు, గోడౌన్లపై తనిఖీలు చేపట్టండి

పనులకు తరలించడంపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కృత్రిమ ఎరువుల కొరత సృష్టించి బ్లాక్ మార్కెట్‌కు తరలించే అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ మేరకు అక్రమ నిల్వలపై నిఘా పెట్టేందుకు వీలుగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఫెర్టిలైజర్ డీలర్లు, గోదాములపై ప్రత్యేక తనిఖీలు చేపట్టాలని వ్యవసాయ శాఖ కమిషనర్‌కు స్పష్టమైన ఉత్తర్వులు జారీ చేశారు. ఎరువుల పంపిణీలో వ్యవసాయ శాఖ అధికారుల వైపు నుంచి ఏమైనా నిర్లక్ష్యం ఉందా అనే కోణంలోనూ తక్షణమే విచారణ జరపాలని ఆయన సూచించారు. రైతులకు సాగు సమయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా సకాలంలో ఎరువులు అందేలా చర్యలు తీసుకోవాలని, ఇందుకోసం ఇకపై ప్రతిరోజూ జిల్లాల వారీగా ఎరువుల నిల్వలపై (స్టాక్) ప్రత్యేకంగా మానిటరింగ్ చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. అన్నదాతలను మోసం చేసే ఏ ఒక్క చర్యను ప్రభుత్వం ఉపేక్షించబోదని హెచ్చరించారు. ఏ డీలరైనా ఎరువులను బ్లాక్‌కు తరలించినా లేదా పక్కదారి పట్టించినా వారి లైసెన్సులను తక్షణమే రద్దు చేయడంతో పాటు, వారిపై కఠినమైన క్రిమినల్ కేసులు నమోదు చేయాలని మంత్రి అచ్చెన్నాయుడు అధికారులను ఆజ్ఞాపించారు.

# మహానాడు తీర్మానాల కమిటీ సమావేశం.. కీలక విషయాలు వెల్లడించిన సోమిరెడ్డి..

అమరావతి, మే 20 : గుంటూరు జిల్లా మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో మహానాడు తీర్మానాల కమిటీ సమావేశం ముగిసింది. ఈ సమావేశానికి తీర్మానాల కమిటీ సభ్యుడు, ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సహా పలువురు సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కీలక నిర్ణయాలను తీసుకున్నట్లు సోమిరెడ్డి తెలిపారు. ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్.. టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ అయిన తర్వాత తొలిసారి నిర్వహిస్తున్న మహానాడు కావడంతో పార్టీ శ్రేణులకు ప్రతిష్టాత్మకంగా మారిందని అన్నారు. ఈ మేరకు రెండు రోజుల పాటు నిర్వహించే మహానాడులో మొత్తం 19 తీర్మానాలు ప్రవేశపెట్టాలని తీర్మానాల కమిటీ నిర్ణయించిందని సోమిరెడ్డి తెలిపారు. వీటిలో అండమాన్‌కు సంబంధించి తొలిసారిగా ఒక తీర్మానం మహానాడులో ప్రవేశపెట్టనున్నట్లు ఆయన పేర్కొన్నారు. అలాగే తెలంగాణ తీర్మానాలు రెండు, మిగతావి ఏపీకి సంబంధించి ఉంటాయన్నారు. ఈ సందర్భంగా వైసీపీపై పలు విమర్శలు గుప్పించారు సోమిరెడ్డి. రెండేళ్లుగా ఏపీలో పౌరులందరూ స్వేచ్ఛగా జీవిస్తున్నారని.. వైసీపీ హయాంలో అలాంటి పరిస్థితి లేదన్నారు. విధ్వంసానికి మారుపేరుగా గొడ్డలి పార్టీ మారిందని సోమిరెడ్డి మండిపడ్డారు. రెండేళ్లుగా ఏపీ సాధించిన పెట్టుబడులు గతంలో ఎప్పుడూ రాలేదని కొనియాడారు. సీఎం చంద్రబాబు బ్రాండ్, లోకేశ్ కృషి, పవన్ తోడ్పాటు, కేంద్రం మద్దతుతో ఎన్నడూ లేని విధంగా పెట్టుబడులు సాధించామని పేర్కొన్నారు. నెల్లూరులో మహానాడు నిర్వహించలేకపోయామనే బాధ ఉన్నప్పటికీ.. పొదుపు చర్యల కోసం హైబ్రిడ్ విధానం తప్పలేదని ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తెలిపారు.

# అవినీతిపరుల వేటే ఆదాయవనరు

కోట్లు మూలుగుతూ పడి ఉంటాయి. అంతేకాదు అవినీతి అంటే ప్రభుత్వ ఖజానా మీద నిశ్శబ్ద యుద్ధం. ఒక రోడ్డు పని సక్రమంగా చేయకపోతే ఆ రోడ్డు రెండేళ్లలో పాడవుతుంది. మళ్లీ ప్రజాధనం ఖర్చు చేయాలి. అంటే అవినీతి వల్ల ప్రభుత్వం రెండుసార్లు నష్టపోతుంది. ఒకసారి పనులు సరిగా చేయకపోవడం వల్ల, రెండోసారి పనులు చేయాల్సి రావడం వల్ల. ఇలాంటివి ఆపగలిగితే కొత్త పన్నులు అవసరం లేకుండానే ప్రభుత్వానికి భారీ మిగులు రావచ్చు.

**ఆకలి లేనప్పుడు అన్నం కూడా తినలేమని పాలకులు గుర్తుంచుకోవాలి**

"అమలు చేయడం అంత సులభంగా కాదు" అంటూ అధికారులు అడ్డుపుల్లలు వేసి ఇలాంటి ప్రజాప్రయోజన ప్రయోగాలు ప్రతిపాదన దశలోనే తుంచిపెట్టేస్తుంటారు. కానీ పాలకులు గుర్తు పెట్టుకోవాల్సిందేమిటంటే... రుచిని ఆకలి లేనప్పుడు అన్నం తినడం, దాహం లేనప్పుడు నీళ్లు తాగడం కూడా కష్టమే!. ప్రస్తుతం నిధులు సమకూర్చుకోవడానికి ఎన్ని అగచాట్లు పడుతున్నాము.

# మిట్స్ యూనివర్శిటీలో కెరీర్ గైడెన్స్ అంశంపై అతిథి ఉపన్యాసం

## - హాజరైన సెంటమ్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ అడ్మిన్‌గా మనీష్






కురబలకోట (ప్రజా సీమ) : మదనపల్లె సమీపంలోని (మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్) మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీలోని ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ (ఈసీఈ) విభాగం వారు మిట్స్ ఇండస్ట్రీ రిలేషన్స్ సెల్ (ఐ.ఆర్.సి) మరియు ఇన్‌స్టిట్యూషన్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ టెలికమ్యూనికేషన్ ఇంజినీర్స్ (ఐఈటీఈ) విద్యార్థి విభాగం సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం "కెరీర్ గైడెన్స్"పై అతిథి ఉపన్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బెంగళూరుకు చెందిన సెంటమ్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ సంస్థలో హెడ్ ఆఫ్ హెచ్ఆర్ అండ్ అడ్మిన్‌గా పనిచేస్తున్న మనీష్ మజుందార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఇంజినీరింగ్ విద్యార్థులు పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా సాంకేతిక నైపుణ్యాలు,కమ్యూనికేషన్ స్కిల్స్ మరియు ప్రాక్టికల్ నాలెడ్జ్ పెంపొందించుకోవాల్సిన అవసరం ఎంతో ఉందని తెలిపారు. తన పరిశ్రమ అనుభవాలను విద్యార్థులతో పంచుకుంటూ,టెక్నికల్ నాలెడ్జ్,లీడర్‌షిప్ లక్షణాలు, టీమ్‌వర్క్,ప్రాబ్లమ్ సాల్వింగ్ స్కిల్స్,ప్రొఫెషనల్ ఎథిక్స్,రిజ్యూమ్ తయారీ,ఇంటర్వ్యూ నైపుణ్యాలు మరియు నిరంతర అభ్యాసం వంటి అంశాల ప్రాధాన్యతను వివరించారు. అలాగే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్,ఎంబెడెడ్ సిస్టమ్స్,ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (ఐఓటీ),ఆటోమేషన్ మరియు డేటా అనలిటిక్స్ వంటి అభివృద్ధి చెందుతున్న సాంకేతిక రంగాలలో భవిష్యత్తులో అపారమైన అవకాశాలు ఉన్నాయని తెలియజేశారు. విద్యార్థులు ఇంటర్న్‌షిప్స్,ప్రాజెక్టులు,ఇండస్ట్రియల్ ట్రైనింగ్,వర్క్‌షాప్స్ మరియు సర్టిఫికేషన్ కోర్సుల ద్వారా ప్రాక్టికల్ నాలెడ్జ్ పెంపొందించుకోవాలని సూచించారు. పరిశ్రమలలో జరిగే నియామక విధానాలు,ఆప్టిట్యూడ్ టెస్టులు,గ్రూప్ డిస్కషన్స్,టెక్నికల్ మరియు హెచ్ఆర్ ఇంటర్వ్యూలలో విజయవంతం కావడానికి అవసరమైన అంశాలపై అవగాహనా కలిపించారు. కార్యక్రమం చివర్లో నిర్వహించిన ప్రశ్నోత్తర సమావేశంలో విద్యార్థులు కెరీర్ ప్లానింగ్,ఉన్నత విద్య,ప్లేస్‌మెంట్స్ మరియు పరిశ్రమల అంచనాలపై తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో విభాగాధిపతి డాక్టర్ సంజయ్ కుమార్ సి.గోరె,డాక్టర్ వి.జయప్రకాశన్,అసిస్టెంట్ డీన్–ఇండస్ట్రీ రిలేషన్స్ డాక్టర్ పి.ఎమ్ బాలాజీ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# అక్రమ సాగునీటి ప్రాజెక్టులు నిర్మిస్తే ఆంధ్రప్రదేశ్ ఎడారే

## - డా.తులసిరెడ్డి



వేంపల్లె నేటి పత్రిక ప్రజాసీమ:తెలంగాణ ప్రభుత్వం అక్రమ సాగునీటి ప్రాజెక్టులు నిర్మిస్తే ఆంధ్రప్రదేశ్ ఎడారి అవుతుందని ఏపిసిసి మీడియా ఛైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి అన్నారు. కృష్ణనదిపై కర్ణాటక రాష్ట్రం 519.60 మీటర్ల ఎత్తులో ఆల్మటి డ్యాంను నిర్మించుకొని 129.72 టిఎంసిల నీటిని నిల్వ చేసుకునేందుకు సుప్రీంకోర్టు అనుమతి ఇచ్చింది. కానీ కర్ణాటక ప్రభుత్వం 524.256 మీటర్ల ఎత్తుకు పెంచి 279.72 టిఎంసిల నీటిని అంటే అదనంగా 150 టిఎంసిల నిల్వ చేసుకునే విధంగా రూ.87,818 కోట్లతో భూసేకరణ, పునరావాస కల్పనకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందన్నారు. ఎగువ రాష్ట్రమైన కర్ణాటక ఆల్మటి ఎత్తు పెంచితే దిగువ రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ లో ప్రజల నోళ్లల్లో మట్టి కొట్టడమే అవుతుందని తులసిరెడ్డి ఆవేదన వెలిబుచ్చారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మొద్దు నిద్ర వీడి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి చట్టపరంగా, న్యాయపరంగా తెలంగాణ అక్రమ ప్రాజెక్ట్ లను అడ్డుకోవాలని తులసిరెడ్డి ప్రభుత్వాన్ని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్ గౌడ్, మల్లెం విజయ భాస్కర్ పాల్గొన్నారు.


# ఉపాధి హామీ ఫీడర్ ఛానల్ పనులను పరిశీలించిన: ఎంపీడీవో జయశ్రీ



పుల్లంపేట ప్రజాసీమ న్యూస్: పుల్లంపేట మండలంలోని అనంతసముద్రం గ్రామ పంచాయతీ పరిధిలోని పాపక్కగారిపల్లి గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ఆధ్వర్యంలో చేపడుతున్న ఫీడర్ ఛానల్ పనులను ఎంపీడీవో కుమారి జయశ్రీ పరిశీలించారు. ఈ సందర్భంగా పనిస్థలంలో హాజరైన కూలీల హాజరు నమోదు విధానాన్ని పరిశీలించిన ఆమె, పనుల పురోగతిపై కూలీలతో మాట్లాడి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న "జలధార--జలహారతి" కార్యక్రమంలో భాగంగా చేపడుతున్న ఈ పనులు గ్రామంలో జల సంరక్షణకు, భూగర్భ జలాల మట్టాన్ని పెంపొందించేందుకు ఎంతో దోహదపడతాయని తెలిపారు. గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ఈ పనులను నాణ్యతతో, సమయపాలనతో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. అలాగే మరింత మంది కూలీలు ఉపాధి హామీ పనులకు హాజరై పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రోత్సహించారు. పనుల అమలులో ఎలాంటి నిర్లక్ష్యం చోటుచేసుకోకుండా టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు నిరంతరం పర్యవేక్షణ చేపట్టి ఇటువంటి అవకతవకలకు పాల్పడకుండా చూడాలని ఆమె సూచించారు ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు

# కన్నుల పండుగలా నారమాకుల గంగమ్మ జాతర

## - అమ్మవారిని దర్శించుకున్న వైకాపా ఇంఛార్జి నిస్సార్ అహమ్మద్





మదనపల్లె (ప్రజా సీమ) : మదనపల్లె రూరల్ మండలం,పొన్నేటి పాళ్యం గ్రామపంచాయతీ పరిధిలోని పనసమాకుల పల్లెలో నిర్వహించిన నారమాకుల గంగమ్మ జాతర ఉత్సవాల్లో వైఎస్సార్సీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు రాజ్‌కుమార్ ఆహ్వానం మేరకు మదనపల్లె నియోజకవర్గ వైఎస్సార్సీపీ సమన్వయకర్త ఎస్.నిసార్ అహమ్మద్ విచ్చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో కలిసి బుధవారం ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎస్.నిసార్ అహమ్మద్ మాట్లాడుతూ నారమాకుల గంగమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని,సకాలంలో వర్షాలు సమృద్ధిగా కురిసి రైతుల కష్టాలు తొలగి ప్రతి కుటుంబం సుఖశాంతులతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఇందులో భాగంగా స్థానిక నాయకులు రాజేష్,కె.వి.రమణ,నజీర్ తదితరులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ వేడుకల్లో వైఎస్సార్సీపీ మేధావుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి వి.ఎస్.రెడ్డి,మాజీ కౌన్సిలర్ ఈశ్వర్ నాయక్,కొత్తపల్లి మహేష్ బాబు,ఎల్.రఘునాథ రెడ్డి,కొత్తపల్లి నాగార్జున నాయుడు,శంకర్ నాయక్,చిప్పిలి మల్లికార్జున రెడ్డి,చెన్నకృష్ణ,దామోదర్,మాలేపాడు చలపతి,నాసిర్, షేక్ జబీ,అబ్దుల్లాలతోపాటు పలువురు స్థానిక నాయకులు,కార్యకర్తలు,గ్రామస్థులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ పథం కార్యక్రమంలో భాగంగా పుల్లంపేట మండలంలో విస్తృత పారిశుధ్య కార్యక్రమాలు




పుల్లంపేట, ప్రజా సీమ న్యూస్: పుల్లంపేట మండలంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న స్వచ్ఛ పథం కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో విస్తృత స్థాయిలో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో ప్రతి గ్రామ పంచాయతీలో 300 నుండి 400 మీటర్ల మేర రహదారుల ఇరువైపులా పేరుకుపోయిన చెత్తను తొలగించి, ముళ్లపొదలను తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా మార్చారు. ఈ సందర్భంగా వత్తలూరు మరియు అనంతసముద్రం గ్రామపంచాయతీల సరిహద్దులోని వడ్డేపల్లి గ్రామ పరిసర ప్రాంతాలను మండల పరిషత్ అభివృద్ధి అధికారి కుమారి జయశ్రీ, డిప్యూటీ మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాసులు పరిశీలించారు. జేసీబీ, ట్రాక్టర్ సహాయంతో చెత్త కుప్పలను తొలగించి, పరిసరాలను శుభ్రపరిచారు. చెమ్మగా ఉన్న ప్రాంతాల్లో సున్నం, బ్లీచింగ్ మిశ్రమాలను చల్లి పారిశుధ్య చర్యలు చేపట్టారు. అలాగే గ్రామ ప్రజలకు ఇంటి పన్ను ఈ నెలాఖరు లోపు చెల్లించిన వారికి 5 శాతం రాయితీ కల్పించబడిందని తెలియజేసి, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచించారు. ఇంటి వద్ద నుంచి వచ్చే తడి చెత్త, పొడి చెత్తను వేర్వేరుగా ఇవ్వాలని, స్వచ్ఛ రథం ద్వారా పొడి చెత్తను విక్రయించి గృహ అవసరాలకు అవసరమైన వస్తువులు పొందవచ్చని గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు. నవీన్, పారిశుధ్య కార్మికులు, ఉపాధి హామీ కూలీలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# జూనియర్ ఎన్టీఆర్ పుట్టినరోజు వేళ పలు సేవాకార్యక్రమాలు

## - రక్తదాన శిబిరం,ఉచిత హెల్మెట్ల పంపిణీ,అన్నదానం


## - ముఖ్య అతిథిగా హాజరైన గజ్జల ఈశ్వర్ నాయుడు






మదనపల్లె (ప్రజా సీమ) : ప్రముఖ తెలుగు సినీ నటుడు జూనియర్ ఎన్టీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని అన్నమయ్య జిల్లా,తంబళ్లపల్లి నియోజకవర్గంలో అభిమానులు బుధవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. కేవలం వేడుకలకే పరిమితం కాకుండా సమాజానికి ఉపయోగపడే రీతిలో భారీ సేవా కార్యక్రమాలను చేపట్టారు. గజ్జల ఈశ్వర్ నాయుడు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాల్లో స్థానిక నాయకులు,అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేశారు. అనంతరం రోడ్డు ప్రమాదాల నివారణే ధ్యేయంగా యువతకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తూ ఉచితంగా హెల్మెట్లను పంపిణీ చేశారు. ప్రయాణాల్లో హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని ఈ సందర్భంగా అవగాహన కల్పించారు. అనంతరం స్థానిక ప్రజలకు,అభిమానులకు భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అంతకు ముందు అభిమానులతో కలిసి కేక్ కట్ చేసి జూనియర్ ఎన్టీఆర్‌కు జన్మదిన శుభా కాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గజ్జల ఈశ్వర్ నాయుడు మాట్లాడుతూ. ప్రతి ఏటా తారక్ పుట్టినరోజును సామాజిక బాధ్యతతో జరుపు కోవడం ఆనవాయితీగా వస్తోందన్నారు. ఈ ఏడాది యువత ప్రాణాల రక్షణ కోసం హెల్మెట్ల పంపిణీ,అత్యవసర సమయాల్లో ప్రాణాలు కాపాడేందుకు రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. రాబోవు రోజుల్లోను ఇలాంటి మరెన్నో సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సురేంద్ర యాదవ్,ముదివేడు షేక్ అయూబ్ బాషా,హెల్పింగ్ మైండ్స్ వ్యవస్థాపకులు అబూబక్కర్ సిద్దిక్ మరియు శేఖర్,తారక్,ఎన్టీఆర్ మధు,హరి తారక్,ప్రకాష్ చంద్ర,ఎన్టీఆర్ లోకేష్,ఎన్టీఆర్ భాను,గిరి,కొమరం భీం,ఎం.ఎం.రెడ్డి,హరీష్ నాయుడు,సనా మనోజ్,శశి అభిమాన సంఘ నాయకులు,యువత,స్థానిక ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పార్టీ అధినేత జగన్‌కు కృతజ్ఞతలు తెలిపిన మడగలం శ్రీనివాసులు



పుల్లంపేట ప్రజాసీమ న్యూస్: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా నియమితులైన మడగలం శ్రీనివాసులు బుధవారం నాడు తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్సీపీ రాష్ట్ర అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డిను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జగన్మోహన్ రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి, తనకు రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా బాధ్యతలు అప్పగించినందుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, ప్రజా సమస్యల పరిష్కారం కోసం అంకితభావంతో పనిచేస్తానని మడగలం శ్రీనివాసులు పేర్కొన్నారు. పార్టీ బలోపేతం కోసం గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ, పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. 2029 ఎన్నికల్లో జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిగా చూడడమే తన లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు మడగలం శ్రీనివాసులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయనకు లభించిన ఈ గౌరవ పదవి పుల్లంపేట మండలంతో పాటు రైల్వే కోడూరు నియోజకవర్గానికి గర్వకారణమని పేర్కొన్నారు.

# అఖిల భారత కెమిస్ట్ సమాఖ్య ఆధ్వర్యంలో బంద్

## - తహసీల్దార్ కీ వినతిపత్రం






వేంపల్లె నేటి పత్రిక ప్రజాసీమ:నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్న ఆన్లైన్ మెడిసిన్ విక్రయ విక్రయాలకు నిరసనగా అఖిల భారత కెమిస్ట్ ఆధ్వర్యంలో మెడికల్ షాప్ లు బంద్ పాటించారు. బుధవారం మెడికల్ షాప్ ల నిర్వాహకులు నినాదాలు చేస్తూ పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం వేంపల్లె మండల తహసీల్దార్ మోహన్ కృష్ణ కీ వినతిపత్రం అందజేశారు. వేంపల్లె కెమిస్ట్డ్రగ్గిస్ట్ అసోసియేషన్ కార్యదర్శి రాయవరం సుబ్బు, ఈసీ సభ్యులు సుబ్బారెడ్డి లు మాట్లాడుతూ ఆన్లైన్ ద్వారా మెడిసిన్ అమ్మకాలతో యువత డ్రగ్స్ కి బానిసలు అవుతున్నారన్నారు. అక్రమ డిస్కౌంట్ లతో ప్రజల ఆరోగ్యాన్ని ప్రమాదంలో నెటుతున్నారని తెలిపారు. నకిలీ మందులకు వ్యతిరేకంగా పోరాటం చేస్తున్నారన్నారు. నకిలీ మందుల అమ్మకాన్ని నివారించాలని డిమాండ్ చేస్తూ బంద్ నిర్వహించినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో చంద్రమోహన్, రాజారాం, సాయి, రామలింగారెడ్డి, రామాంజనేయులు, సతీష్, రామకృష్ణ, షహీద్, దీక్షిత్‌లు పాల్గొన్నారు.

# అవసరమైన రంగాల్లోనే నైపుణ్య శిక్షణ ఇప్పించండి

మార్కాపురం, మే 20: అవసరమైన రంగాల్లోనే నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణ ఇప్పించాలని జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్లోని ఆమె ఛాంబర్ లో బుధవారం జిల్లాలోని నైపుణ్య అభివృద్ధి అధికారులతో పాటు సంబంధిత శాఖ అధికారులతో జిల్లా నైపుణ్య అభివృద్ధి అభివృద్ధి కమిటీ మొదటి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కమిటీ సభ్యులందరూ సమన్వయంతో పనిచేయాలన్నారు. సంబంధిత శాఖ అధికారులు వారి పరిధిలో ఉండే నిరుద్యోగులకు జాబ్ మేళాల వివరాలు తెలియజేయాలన్నారు. అదేవిధంగా ఇతర దేశాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పనకు చర్యలు తీసుకోవాలని కోరారు. వ్యవసాయ, సోలార్ పంప్ టెక్నీషియన్, డ్రోన్ పైలెట్స్, ప్రకృతి వ్యవసాయం, నిర్మాణరంగం వంటి వాటిలో యువతకు శిక్షణ ఇప్పించాల్సిన ఆవశ్యకతను తెలియజేశారు. జిల్లా నైపుణ్య అభివృద్ధి కమిటీలో ఉన్న వివిధ శాఖలకు చెందిన 19 సభ్యులు సమన్వయంతో నిరుద్యోగులకు మంచి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు.

# అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోండి

మార్కాపురం, మే 20 : నూతనంగా ఏర్పడిన మార్కాపురం జిల్లా అభివృద్ధికి ప్రత్యేక చర్యలుతీసుకోవాలని ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి, మార్కాపురం, కనిగిరి ఎమ్మెల్యేలు కందుల నారాయణరెడ్డి, ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, ఎర్రగొండపాలెం తెదేపా ఇన్చార్జి ఎరిక్షన్ బాబు లు జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీతను కోరారు. స్థానిక కలెక్టరేట్లోని ఆమె చాంబర్లో బుధవారం సమావేశమై వీరు జిల్లా అభివృద్ధిపైప్రత్యేకంగా చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా ఏర్పడిన తర్వాతపరిస్థితి,ఉద్యోగులకొరత, నిధులకొరత,వీటిపై ఎలా ముందు కెళ్లాలి వంటిఅంశాలపై సుదీర్ఘంగా మాట్లాడు కున్నారు. ముఖ్యంగా ప్రతి సోమవారం జరిగే పి జి ఆర్ ఎస్ కార్యక్రమానికి ప్రత్యేక హాలు నిర్మించేందుకు ఎంపీనిధుల నుంచి చర్యలు తీసుకుంటా మని ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి తెలిపారు. అదేవిధంగా హట్కో ఫండింగ్ ఏజెన్సీ ద్వారా నిధులు తీసుకువచ్చిమార్కాపురం మున్సిపాలిటీని అభివృద్ధిచేసేందుకు ప్రత్యేకచర్యలు తీసుకోబోతున్నట్లు వివరించారు.

# ఆన్‌లైన్ మందుల అమ్మకాలకు బ్రేక్ వేయాలి

## - విజయవంతంగా ముగిసిన డ్రగ్గిస్ట్,కెమిస్టుల బంద్




మదనపల్లె (ప్రజా సీమ) : ఆన్‌లైన్ మందుల విక్రయాలను నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ ఆల్ ఇండియా ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిస్ట్స్ అండ్ఇ డ్రగ్గిస్ట్స్ (ఏఐఓసీడి) బుధవారం చేపట్టిన సమ్మె విజయవంతమైంది. పట్టణంలో మందుల దుకాణాలన్నీ మూతపడడంతో రోగులు ఇక్కట్లు ఎదొర్కొన్నారు. ఈ సందర్భంగా అన్నమయ్య జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు సూర్యప్రకాష్,జిల్లా కార్యదర్శి టి. భూషణ్ గుప్తా,కోశాధికారి సుబ్రహ్మణ్యంలు మాట్లాడుతూ అక్రమ ఈ-ఫార్మసీల వల్ల ప్రజారోగ్యానికి పొంచి ఉన్న ముప్పును నిరసిస్తూ దేశవ్యాప్త బంద్ చేపట్టడం జరిగిందన్నారు. మందులు అనేవి సాధారణ వినియోగ వస్తువులు కావని,అవి నేరుగా రోగి ప్రాణాలతో ముడిపడి ఉంటాయని,ప్రస్తుతం ఆన్‌లైన్‌లో సాగుతున్న మందుల విక్రయాల వల్ల అనేక ప్రమాదాలు పొంచి ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఆన్‌లైన్ మందుల విక్రయాలతో ఒకే ప్రిస్క్రిప్షన్‌ను పలుమార్లు వాడటం,నకిలీ ప్రిస్క్రిప్షన్లతో మందులు పొందే అవకాశం ఉందన్నారు. యాంటీబయోటిక్స్,చెడు వ్యసనాలకు అలవాటు చేసే మందులు సులభంగా లభించడం వల్ల యువత ప్రమాదంలో పడుతోందన్నారు. రాష్ట్రాల మధ్య సరైన పర్యవేక్షణ లేకపోవడం వల్ల నకిలీ లేదా నాణ్యత లేని మందులు సరఫరా అయ్యే ప్రమాదం ఉందన్నారు. పెద్ద కంపెనీలు డ్రగ్ ప్రైస్ కంట్రోల్ ఆర్డర్ నిబంధనలను అతిక్రమిస్తూ భారీ డిస్కౌంట్లు ఇస్తున్నాయని,దీనివల్ల చిన్న కెమిస్టుల జీవనాధారం దెబ్బతింటోందన్నారు. నేటి భారీ డిస్కౌంట్లు రేపటి కార్పొరేట్ ఏకాధిపత్యానికి దారితీస్తాయని వారు హెచ్చరించారు. కోవిడ్ సమయంలో అత్యవసరంగా తెచ్చిన జీఎస్సార్ 220 (ఈ) నిబంధనను తక్షణమే ఉపసంహరించుకుని,ఈ-ఫార్మసీలకు అనుమతినిచ్చే జీస్సార్ 817(ఈ) నోటిఫికేషన్‌ను రద్దు చేయాలన్నారు. అక్రమంగా కొనసాగుతున్న ఆన్‌లైన్ ఫార్మసీలను తక్షణమే మూసివేయాలన్నారు. దీంతో పాటు దోపిడీ ధరల విధానాలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 47 ప్రకారం ప్రజారోగ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని గుర్తు చేశారు. ప్రధానమంత్రికి,సంబంధిత శాఖలకు పలుమార్లు విన్నవించినా స్పందన లేకపోవడం వల్లే బంద్ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ప్రభుత్వం స్పందించని పక్షంలో భవిష్యత్తులో నిరవధిక సమ్మెకు దిగుతామని హెచ్చరించారు. దేశంలోని మందుల పంపిణీ వ్యవస్థ బలహీనపడితే,ఆ నష్టం సామాన్య రోగికే ఎక్కువగా జరుగుతుందన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న 12.40 లక్షల మంది కెమిస్టులు,డిస్ట్రిబ్యూటర్ల ప్రయోజనాలే లక్ష్యంగా ముందుకు సాగుతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు శ్రీధర్,బాలాజీ,మురళి,సత్యప్రసాద్,అంజాద్,దేవప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# సాఫ్ట్‌బాల్ క్రీడను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్తాం

## - సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు పి.షణ్ముగం

## - హోరాహోరి పోటీల్లో చిత్తూరు జట్ల ప్రతిభ





మదనపల్లె (ప్రజా సీమ) : గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి, వారికి మెరుగైన శిక్షణ అందించి అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు పి. షణ్ముగం తెలిపారు. బుధవారం చిత్తూరులోని పివికెఎన్ డిగ్రీ కళాశాల క్రీడా మైదానంలో చిత్తూరు జిల్లా జట్టు మరియు తమిళనాడు రాష్ట్రంలోని సేలం జిల్లా జట్ల మధ్య ఫ్రెండ్లీ సాఫ్ట్‌బాల్ మ్యాచ్‌లు ఉత్సాహభరితంగా నిర్వహించారు. ఈ పోటీల్లో బాలబాలికలు హోరాహోరీగా తలపడి తమ ప్రతిభను చాటుకున్నారు. అండర్-14 బాలుర విభాగంలో చిత్తూరు జట్టు ఒక పాయింట్ తేడాతో విజయం సాధించగా,అండర్-17 బాలికల విభాగంలో కూడా చిత్తూరు జట్టు రెండు పాయింట్ల తేడాతో గెలుపొందింది. అండర్-19 బాలుర విభాగంలో సేలం జట్టు ఒక పాయింట్ తేడాతో విజయం సాధించింది. ఈసందర్భంగా పి. షణ్ముగం మాట్లాడుతూ సమ్మర్ కోచింగ్ క్యాంప్‌లో భాగంగా గత 20 రోజులుగా చిత్తూరు జిల్లా సాఫ్ట్‌బాల్ క్రీడాకారులకు ఉచిత శిక్షణ అందించామని తెలిపారు. అదేవిధంగా తమిళనాడు సేలం జట్టు కూడా తమ సమ్మర్ క్యాంప్ పూర్తి చేసుకుని చిత్తూరుకు వచ్చి ఫ్రెండ్లీ మ్యాచ్‌ల్లో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. క్రీడల్లో గెలుపోటములను సమానంగా స్వీకరించి మరింత కృషితో ముందుకు సాగాలని క్రీడాకారులకు సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లోని యువతలో సాఫ్ట్‌బాల్‌పై ఆసక్తి పెంచేందుకు కోచ్‌లు విశేషంగా కృషి చేస్తున్నారని కొనియాడారు. క్రీడాకారులకు రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న 3 శాతం రిజర్వేషన్ ద్వారా పేద,మధ్యతరగతి విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఇందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి అవకాశాలను విద్యార్థులు సద్వియోగం చేసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. తమిళనాడు సేలం జిల్లా నుంచి వచ్చిన కోచ్‌లు మాట్లాడుతూ తమ జట్టుకు చిత్తూరులో వసతి,భోజన సౌకర్యాలు కల్పించిన సాఫ్ట్‌బాల్ అసోసియేషన్‌కు గౌరవ అధ్యక్షులు షణ్ముగంకు ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి ఫ్రెండ్లీ మ్యాచ్‌లు కొనసాగించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా పీడీలు లోకేష్,రమేష్,దేవా,తమిళనాడు సేలం జిల్లా కోచ్‌లు నవీన్ రాజు,కుమారవేలు,జయప్రకాష్,ధరణి తదితరులు పాల్గొన్నారు.

### ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారికి తుశీసి హెలిప్యాడ్ నందు ఘనంగా వీడ్కోలు పలికారు

కుప్పం, (ప్రజా సీమ) మే 20 : జిల్లాలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కుప్పంలో పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్నారు. పర్యటన ముగించుకుని శాంతిపురం మండలంలో తుశీసి హెలిప్యాడ్ నందు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కి అధికారులు అనధికారులు ఘనంగా వీడ్కోలు పలికారు పలికిన వారిలోజిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, ప్రభుత్వ విప్ మరియు ఎం ఎల్ సి కంచర్ల శ్రీకాంత్, ఎ పి ఎస్ ఆర్ టి సి చైర్మన్ పి ఎస్ మునిరత్నం, మనోహర్, ఎక్స్ ఎంఎల్ సి గౌనివారి శ్రీనివాసులు, పలమనేరు, కుప్పం మరియు మదనపల్లి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ డా. సురేష్, రెస్కో చైర్మన్ ప్రతాప్, ఎ ఎం సి చైర్మన్ జి ఎం రాజు, ఎస్పి తుషార్ డూడి, జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, తదితరులు పాల్గొన్నారు.

# జగన్ ను కలిసిన బ్రాహ్మణ సంఘం ప్రతినిధులు

## రాజధానిలో ఆంధ్ర కేసరి స్మృతివనం, అసెంబ్లీ ప్రాంగణంలో విగ్రహం ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి



తాడేపల్లి(ప్రజాసీమ): వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఏర్పాటయ్యాక రాష్ట్ర రాజధానిలో ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు స్మృతివనం ఏర్పాటుతోపాటు, అసెంబ్లీ ప్రాంగణంలో ఆ మహనీయుని విగ్రహం నెలకొల్పాలని బ్రాహ్మణ సంఘం ప్రతినిధులు వైఎస్ జగన్మోహన్ రెడ్డిని కోరారు. ప్రకాశం పంతులు 69వ వర్ధంతి సందర్భంగా బుధవారం వారు మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు నేతృత్వంలో పార్టీ కేంద్ర కార్యాలయంలో జగన్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఆయన సానుకూలంగా స్పందించారు. అనంతరం పార్టీ కేంద్ర కార్యాలయం వద్ద బ్రాహ్మణ సంఘం ప్రతినిధులు జ్వాలాపురం శ్రీకాంత్, ద్రోణంరాజు శ్రీవాత్సవ, పురుషోత్తమ శర్మ మీడియాతో మాట్లాడారు. స్వాతంత్ర్య సమరయోధులలో దక్షిణ భారతావనిలో ప్రకాశం పంతులు అగ్రగణ్యులని, అలాంటి మహనీయుడి జీవిత విశేషాలు భావితరాలకు తెలియజేయాలన్నదే తమ ఉద్దేశమన్నారు. రాబోయే ఎన్నికల్లో బ్రాహ్మణ సంఘం జగన్ గారికి అండగా ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో రాంపల్లి రవిచంద్ర, ఈ.కృష్ణమాచారి, సీహెచ్ శ్రీనివాసరావు, కె.వెంకట సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా జూనియర్ ఎన్టీఆర్ జన్మదిన వేడుకలు

## - పలు సేవా కార్యక్రమాలు నిర్వహించిన అభిమానులు







మదనపల్లె (ప్రజా సీమ) : తెలుగు సినీ పరిశ్రమలో యువ కథానాయకుడు,యంగ్ టైగర్ ఎన్టీఆర్ జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. ఎన్టీఆర్ ఫ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు టెంపర్ రాజేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు పెద్దసంఖ్యలో అభిమానులు తరలివచ్చారు. ఇందులో భాగంగా సాయిచిత్ర థియేటర్ వద్ద రక్తదాన శిబిరం,ఆర్టీసీ బస్టాండ్ అంబేద్కర్ కూడలి వద్ద కేక్ కటింగ్,పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టెంపర్ రాజేష్ మాట్లాడుతూ జూనియర్ ఎన్టీఆర్ తన విలక్షణమైన నటనతో అనతి కాలంలోనే తెలుగు ప్రేక్షకులు మనసులు గెలుచుకున్నారన్నారు. అదేవిధంగా తన సంపాదనలో కొంత సేవా కార్యక్రమాలకు వినియోగిస్తూ యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు. తమ అభిమాన నటుడు జూనియర్ ఎన్టీఆర్ స్ఫూర్తితో సేవా కార్యక్రమాలలో భాగస్వాములమవుతామని ఆయన స్పష్టం చేశారు. సమాజ శ్రేయస్సు కోసం పరితపించే జూనియర్ ఎన్టీఆర్ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శీను,హేమం త్,రవి,గణి,చెన్నారెడ్డి,రమేష్,శ్రీనివాసులు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# కలకడలో ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సమావేశం



కలకడ (ప్రజా సీమ):కలకడ మండల తహసీల్దార్ మహేశ్వరి ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో మండల స్థాయి అధికారులు, ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. సమావేశంలో మండలంలోని వివిధ ఎస్సీ, ఎస్టీ గ్రామాలకు సంబంధించిన సమస్యలను సభ్యులు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా తాగునీరు, రహదారులు, విద్యుత్, గృహాలు, పింఛన్లు, సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలపై చర్చించారు. అలాగే మండలంలో రెవెన్యూ శాఖకు సంబంధించిన రీ-సర్వేల్లో అవకతవకలు జరిగాయని సభ్యులు ఆరోపించారు. భూముల కొలతలు, హద్దులు, రికార్డుల విషయంలో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ అంశాలపై పూర్తిస్థాయిలో సర్వే నిర్వహించి సమస్యలను పరిష్కరించాలని అధికారులను కోరారు. గ్రామాల సమస్యలను పరిశీలించి త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలుతీసుకుంటామని అధికారులు హామీఇచ్చారు. ప్రజలకు న్యాయం జరిగేలా సంబంధిత శాఖలతో సమన్వయం చేసి చర్యలు చేపడతామని తహసీల్దార్ మహేశ్వరి బాయ్ తెలిపారు.

# నీ వల్లే నువ్వు బాగుపడాలి

## బౌద్ధ మహా ఉపాసకులు చెన్నూరు ఆంజనేయరెడ్డి





అమరావతి బ్యూరో (ప్రజాసీమ): "ఎవరో వచ్చి నిన్ను ఉద్ధరించరు నీ వల్లే నువ్వు బాగుపడాలి. నీతివంతమైన పునాదులు లేకుండా నువ్వు ధ్యానం చేసినా, దానం చేసినా ప్రయోజనం లేదు" అనేవి బౌద్ధ మత ప్రధాన సిద్ధాంతాలని సుప్రసిద్ధ బౌద్ధ మహా ఉపాసకులు, రిటైర్డ్ ఐపీఎస్ అధికారి చెన్నూరు ఆంజనేయరెడ్డి అన్నారు. మంగళరిలోని టి. లక్ష్మీ పెరుమాళ్ ఇంటివద్ద ఏర్పాటు చేసిన స్వేచ్ఛా బౌద్ధ విహార్ లో రేకా కృష్ణార్జున బోధి అధ్యక్షతన బుధవారం ఉదయం ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశానికి ఆయన విచ్చేశారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ దుఃఖం అనేది శారీరకంగానూ, మానసికంగానూ ఉంటుందని, దాని నిర్మూలన గురించి మొదట ఆలోచించినది గౌతమ బుద్ధుడేనని చెప్పారు. దుఃఖానికి గల కారణాలను తెలుసుకుని వాటినుంచి విముక్తి పొందడానికి ఆయన అష్టాంగమార్గాలను సూచించారన్నారు. మంగళగిరికి చాలా గొప్ప చరిత్ర ఉందని, ఆంధ్రప్రదేశ్ రాజధానిని ఇక్కడే పెట్టి ఉంటే రాజధాని సమస్య వచ్చి ఉండేదే కాదని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా లక్ష్మీ పెరుమాళ్ దంపతులను సన్మానించారు. బౌద్ధ భూమి' పుస్తకాన్ని ఆవిష్కరించారు. బుద్ధుడు ఆవహించాడా అన్న చందాన అనర్గళంగా నీతివచనాలు చెప్పిన కృష్ణార్జున బోధి మనవడికి జ్ఞాపికను అందజేశారు. బౌద్ధ మత కార్యక్రమాలకు సహకరిస్తున్న పలువురిని అభినందించారు. ఈ సందర్భంగా "అభినవ అశోకుడు ఆంజనేయరెడ్డి" అంటూ ఆలపించిన పాట ఆయన సేవలను తెలియజేసింది. ప్రముఖ కళాకారుడు, రచయిత ఎస్. భూపతి రచించిన ఈ గీతాన్ని ప్రముఖ చేనేత వస్త్ర వ్యాపారి పి. లక్ష్మణరావు శ్రావ్యంగా ఆలపించారు. ఈ సందర్భంగా రేకా కృష్ణార్జున బోధి మాట్లాడుతూ ఆంజనేయరెడ్డిగారు బౌద్ధానికి విశేషమైన కృషి చేశారని కొనియాడారు. ఐపీఎస్ ఆఫీసరుగా ఆయన ఎన్నో రంగాలను అభివృద్ధి పథంలో పయనింపజేశారని చెప్పారు.

# గోకులం షెడ్లతో రైతులకు ప్రయోజనం

## – తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు






వీరబల్లి,(ప్రజా సీమ):ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రైతుల,పశువుల అభివృద్ధి కోసం చేపట్టిన గోకులం షెడ్ల నిర్మాణల వల్ల రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు పేర్కొన్నారు.బుధవారం నాడు వీరబల్లె మండలం,కావలిగడ్డ గ్రామం నందు పర్యటిస్తూ నూతనంగా నిర్మించిన గోకులం షెడ్ ను చమర్తి జగన్ మోహన్ రాజు ప్రారంభించారు.ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం పాడి పశువుల అభివృద్ధి కోసం రాయితీ కింద గోకులం షెడ్లను,పశుగ్రాసాన్ని కూడా అందిస్తుందని జగన్ మోహన్ రాజు తెలియజేశారు.రైతు పండుగ పోస్టర్స్ ఆవిష్కరణ,,రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు పేర్కొన్నారు.బుధవారం నాడు వీరబల్లె నందు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతు పండుగ పోస్టర్స్ చమర్తి జగన్ మోహన్ రాజు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ రైతులు రైతులు నూతన వ్యవసాయ పద్ధతులను అలవర్చుకోవాలని,అధిక దిగుబడులు సాధించి ఆర్థికంగా ఎదగాలని జగన్ మోహన్ రాజు సూచించారు.అదేవిధంగా ఆయన మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వం రైతు సంక్షేమాన్ని పూర్తిగా గాలికి వదిలేసిందని,కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమానికి అనేక పథకాలను ప్రవేశపెట్టిందని జగన్ మోహన్ రాజు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు/సచివాలయ సిబ్బంది, పలువురు పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ఏర్పాటు చేసిన స్కిల్ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

(ప్రజా సీమ)మచిలీపట్నం మే 20: పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా జిల్లాలోని యువత నైపుణ్యాలను పెంపొందించుకొని మంచి ఉపాధి అవకాశాలు పొందాలని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన స్కిల్ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పిలుపునిచ్చారు. బుధవారం జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పామర్రు నియోజకవర్గం పామర్రు మండలంలోని కురుమద్దాలీ గ్రామం లో పర్యటించి ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాల తీరు తెన్నులను పరిశీలించారు. జిల్లా కలెక్టర్ కురుమద్దాలి గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ( ఏపీ ఎస్ ఎస్ డి సి ) నిర్వహిస్తున్న స్కిల్ హబ్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్కిల్ హబ్‌లో ప్రస్తుతం కొనసాగుతున్న శిక్షణ కోర్సుల వివరాలను తెలుసుకొని, గత బ్యాచ్‌లకు సంబంధించిన ప్లేస్‌మెంట్ వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. శిక్షణ పొందిన అభ్యర్థులు ఏఏ సంస్థల్లో ఉద్యోగాలు పొందారు, వారి ప్రగతి ఎలా ఉందనే అంశాలపై సమగ్రంగా విచారించారు. అనంతరం శిక్షణ పొందుతున్న విద్యార్థులతో నేరుగా మాట్లాడి, వారికి ఇస్తున్న శిక్షణలో నాణ్యత, భవిష్యత్ ఉపాధి అవకాశాలపై అభిప్రాయాలు తెలుసుకున్నారు. విద్యార్థులు తమ నైపుణ్యాలను మరింత అభివృద్ధి చేసుకొని, పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా తయారవ్వాలని సూచించారు.

# పెద్దకర్మకు హాజరై నివాళులు అర్పించిన వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి




రైల్వే కోడూరు( ప్రజా సీమ ) తిరుపతి జిల్లా రైల్వే కోడూరు మండలం ఓబనపల్లి గ్రామం నందు పోలిన సుబ్బమ్మ పెధకర్మకు హాజరైన రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి. ఈ సందర్భంగా సుబ్బమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో ధనుంజయ నాయుడు, పోలిన శ్రీనాథ్, కుకట్ల లక్ష్మీ నారాయణ,కట్ట వంశీ, పోలిన కుమార్, ప్రసాద్ రెడ్డి, పోలిన సనత్, తుంగ జయకృష్ణ, కస్తూరి మహేష్, సర్పంచ్ గోపి, ఎంపీటీసీ మహేశ్వర్ రెడ్డి, కృష్ణారెడ్డి, అనంతరాజుపేట షఫీ, అనంతరాజుపేట మని, మరియు పార్టీ నాయకులు పాల్గొన్నారు

# పీలేరు క్రాస్ రోడ్డు కూడలిలో ఘనంగా జూనియర్ ఎన్టీఆర్ జన్మదిన వేడుకలు



పీలేరు క్రాస్ రోడ్డు కూడలిలో అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భారీ సంఖ్యలో యువత హాజరై సందడి చేశారు.అభిమానులు కేక్ కట్ చేసి, జూనియర్ ఎన్టీఆర్ ఫోటోలకు పాలాభిషేకం నిర్వహించారు. భారీ ఎత్తున టపాసులు పేల్చుతూ సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా అభిమాన సంఘాల నాయకులు మాట్లాడుతూ జూనియర్ ఎన్టీఆర్ తన నటనతో పాటు క్రమశిక్షణ, సేవా కార్యక్రమాలతో యువతకు స్ఫూర్తిగా నిలుస్తున్నారని తెలిపారు. ఆయన మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.కార్యక్రమంలో అన్నదానం, కేక్ పంపిణీ, పండ్ల పంపిణీ, శీతల పానీయాల పంపిణీ వంటి సేవా కార్యక్రమాలు నిర్వహించారు. క్రాస్ రోడ్డు కూడలిలో అభిమానుల రద్దీతో పండుగ వాతావరణం నెలకొంది.ఈ కార్యక్రమంలో అభిమాన సంఘాల సభ్యులు, యువత మరియు పెద్ద సంఖ్యలో అభిమానులు పాల్గొన్నారు.

# వేడిగాలుల పట్ల జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## - నేడు గరిష్టంగా 42 డిగ్రీల సెల్సియస్ నమోదు
## - అన్నమయ్య కలెక్టర్ నిశాంత్ కుమార్ సూచనలు



మదనపల్లె (ప్రజా సీమ) : అన్నమయ్య జిల్లాలో తీవ్ర ఎండలు మరియు వడగాల్పులు కొనసాగుతున్న నేపథ్యంలో జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో సూచించారు.బుధవారం జిల్లాలో గరిష్ట ఉష్ణోగ్రత 42 డిగ్రీల సెల్సియస్ గాలివీడు మండలంలో నమోదైనట్లు తెలిపారు.రాబోయే రోజులలో కూడా అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉన్నందున ప్రజలు అవసరమైతే తప్ప మధ్యాహ్నం 12 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు బయటకు రావద్దని సూచించారు.ముఖ్యంగా చిన్నపిల్లలు,వృద్ధులు,గర్భిణీలు మరియు అనారోగ్యంతో బాధపడుతున్న వారు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.ప్రజలు తగినంత నీరు,మజ్జిగ,ఓఆర్ఎస్ వంటి ద్రవ పదార్థాలు ఎక్కువగా తీసుకోవాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటికే 344 చలివేంద్రాలు ఏర్పాటు చేసి తాగునీరు మరియు మజ్జిగ అందుబాటులో ఉంచినట్లు తెలిపారు.వడదెబ్బ లక్షణాలు కనిపిస్తే వెంటనే సమీప ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించాలని సూచించారు.ప్రజలంతా అప్రమత్తంగా ఉండి ప్రభుత్వ సూచనలు పాటించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

# జేయంఆర్ మెగా క్రికెట్ టోర్నమెంట్ పోస్టర్ ఆవిష్కరణ

## -రాజంపేట నియోజకవర్గ క్రీడాకారులకు అద్భుత అవకాశం



రాజంపేట,(ప్రజా సీమ) యువతలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాలను వెలికితీసేందుకు మరియు వారికి సరైన వేదికను కల్పించేందుకు రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు ఆధ్వర్యంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా జే యం ఆర్ మెగా క్రికెట్ టోర్నమెంట్"ను నిర్వహిస్తున్నారు. ఈ మెగా టోర్నమెంట్‌కు సంబంధించిన వాల్ పోస్టర్‌ను ఈరోజు రాజంపేట నందు జగన్మోహన్ రాజు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని యువత క్రీడల్లో రాణించాలని, క్రమశిక్షణ, పట్టుదలతో ఆడి టోర్నమెంట్‌ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ ప్రతిష్టాత్మక క్రికెట్ టోర్నమెంట్‌ను అత్యంత పకడ్బందీగా, ప్రొఫెషనల్ స్థాయిలో నిర్వహించేందుకు ఆర్గనైజేషన్ బాధ్యతలను ఒంటిమిట్ట జడ్పిటిసి ముద్దు కృష్ణారెడ్డి మరియు శ్రీనివాస్ రాజు స్వీకరించారు. క్రీడాకారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, మ్యాచ్‌లను పారదర్శకంగా మరియు ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు ఆర్గనైజర్లు తెలిపారు. గ్రామీణ ప్రాంత క్రీడాకారుల ప్రతిభను గుర్తించడానికి ఈ టోర్నమెంట్ ఒక చక్కని అవకాశమని, భారీ బహుమతులతో కూడిన ఈ పోటీల్లో జట్లు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని వారు కోరారు.పోస్టర్ విడుదల కార్యక్రమంలో, రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ ప్రతాప్ రాజు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి ఇడిమడకల కుమార్, ఏఎంసీ చైర్మన్ గన్నె సుబ్బ నరసయ్య, ఒంటిమిట్ట జడ్పిటిసి ముద్దుకృష్ణారెడ్డి, రాజంపేట టౌన్ అధ్యక్షుడు దగ్గుబాటి సుబ్రహ్మణ్యం నాయుడు, సింగిల్ విండో డైరెక్టర్ పరశురాం, కౌన్సిలర్ రాజేష్, యూనిట్ ఇంచార్జ్ మహమ్మద్ అలీ, సర్పంచ్ హరి, హస్తవరం గ్రామానికి శివరామరాజు తదితరులు పాల్గొన్నారు.

# రైతు ఉత్పత్తిదారుల సంఘాల బలోపేతం కోసం ఏస్ అగ్రి బిజినెస్ ప్రవేట్ సంస్థతో ప్రభుత్వం ఎంఓయూ



అమరావతి,(ప్రజా సీమ): ఆంధ్ర ప్రదేశ్ ఫుడ్ ప్రాసెసింగ్ సంస్థ, రాష్ట్రంలోని రైతు ఉత్పత్తి ధారుల సంఘాల బలోపేతం మరియు మార్కెటింగ్ నెటవర్క్ పై న్యూఢిల్లీలోని నోయిడాకు చెందిన ఏస్ అగ్రి బిజినెస్ ప్రవేట్ సంస్థతో రాష్ట్ర పరిశ్రమలు మరియు వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ గుప్తా సమక్షంలో ఒప్పందం జరిగింది. ఈ ఒప్పందం ద్వారా రాష్ట్రంలోని రైతు ఉత్పత్తి దారుల సంఘాలను సంఘటితం చేసి వారికి జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయిలో మార్కెటింగ్ సదుపాయం, ఆహార శుద్ధి యూనిట్స్ ఏర్పాటు, విలువ ఆధారిత వ్యవసాయ ఉత్పాతులను ప్రోత్సహించడం, రైతులకు శిక్షణ కార్యక్రమాలు కల్పించడం జరుగుతుందని మంత్రి టీజీ భరత్ చెప్పారు. ఈ సంస్థ అధిక విలువ ఆధారిత పంటలు అయిన కోకో, కాఫీ, కొబ్బరి, మిరప (ఎండు) పసుపు మరియు మిరియాలు మొదలగు వాటిపై రైతు ఉత్పత్తి దారుల సంఘాల ద్వారా ప్రతేక్యమైన మార్కెటింగ్ నెట్ వర్క్ కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సెక్రటరీ (ఫుడ్ ప్రాసెసింగ్) చిరంజీవ్ చౌదరి, ఇండస్ట్రీస్ మరియు కామర్స్ శాఖ సెక్రటరీ డా. యువరాజ్, ఫుడ్ ప్రాసెసింగ్ సంస్థ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డా. శేఖర్ బాబు గెడ్డం, ఏపీఐఐసీ ఎం.డి దినేష్ కుమార్, ఏస్ అగ్రి బిజినెస్ ప్రవేట్ సంస్థ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ త్రివేణి సతి పాల్గొన్నారు.

PRGI Regd. No : APTEL/26/A0819
దినపత్రిక
ప్రజాసీమ
జాతీయ తెలుగుదినపత్రిక



# వీరబల్లి మండలంలో ఉద్రిక్తత



వీరబల్లి,(ప్రజా సీమ):కడప జిల్లా రాజంపేట నియోజకవర్గం వీరబల్లి మండలం మొరవకాడ వడ్డీపల్లెలో బుధవారం ఉద్రిక్తత నెలకొంది. గ్రామానికి చెందిన పాత కక్షలు దృష్టిలో ఉంచుకొని అదే గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త... ఇంటికి తాళం వేసి బహిష్కరణ చేయడంతో బాధిత కుటుంబం అధికారులను ఆశ్రయించిన సత్వర న్యాయం జరగలేదు ఇరు వర్గాలు రాజంపేట నియోజకవర్గ ఇన్చార్జి చమర్తి జగన్మోహన్ రాజు దృష్టికి గ్రామంలో నెలకొన్న పరిస్థితులను తెలియజేశారు. తెదేపా కార్యకర్త ఇంటికి తాళం వేసి బహిష్కరణ చేయడంపై ఆయన మరో వర్గానికి ఇది సరైన పద్ధతి కాదని వెంటనే తాళం తీసి గ్రామంలో అందరూ కలిసి మెలిసి ఉండాలని సూచించారు అయినప్పటికీ బాధితుని కుటుంబానికి తాళం తీయకపోవడంతో బుధవారం నియోజకవర్గ ఇన్చార్జి జగన్మోహన్ రాజు రెవెన్యూ పోలీస్ అధికారులతో కలిసి గ్రామానికి వెళ్లారు బాధ్యత కుటుంబంతో మాట్లాడుతుండగానే మరో వర్గానికి చెందినవారు ఘర్షణ దిగారు దాంతో గ్రామంలో ఉధృత పరిస్థితి నెలకొంది పోలీసులు రెవెన్యూ అధికారులు ఎదుటనే తాళం వేసిన వారు మరోసారి దౌర్జన్యం చేసేందుకు ప్రయత్నించడంతో సుండుపల్లి సీఐ మస్తాన్ వీరబల్లి ఎస్ఐ సుస్మితలు అక్కడ చేరుకొని పరిస్థితిని అదుపు చేశారు. గతంలో జరిగిన తప్పుకు క్షమించాలని బాధిత కుటుంబ సభ్యులు అధికారులు ఎదుట క్షమాపణ కోరిన తాళాలు ఇవ్వకుండా మొండికేశారు. ఆ గ్రామానికి చెందిన ఇతర ప్రాంతాల్లో పనిచేస్తున్న ఓ డి.ఎస్.పి ఈ వ్యవహారంలో జోక్యం చేసుకొని గతంలో జరిగిన సంఘటనలో న్యాయం జరగలేదని ఇప్పుడు తాళం ఎలా ఇస్తారంటూ ఒక వర్గానికి అనుకూలంగా మాట్లాడటంతో పాటు సీఐ మస్తాన్ కు ఫోన్ చేసి వాదించారు. అక్కడే ఉన్న నియోజకవర్గ ఇన్చార్ జగన్మోహన్ రాజుతో కూడా ఫోన్లో డి.ఎస్.పి మాట్లాడుతూ తాళం తీయించడానికి వీలులేదని వాదించడంతో గ్రామంలో నెలకొన్న పరిస్థితులకు డీఎస్పీనే కారణం అంటూ స్థానికులు కొందరు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు దాంతో తాసిల్దార్ ఖాజాబీ పంచనామ నిర్వహించి తాళాలు తెరిపించి బాధ్యత కుటుంబానికి ఎలాంటి ఇబ్బందులు కలిగించిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించడంతో పరిస్థితి సద్దుమణిగింది. గ్రామంలో సమస్య తీవ్ర స్థాయికి చేరినప్పటికీ ఎందుకు పరిష్కరించలేకపోయారని నియోజకవర్గ జగన్మోహన్ రాజు పోలీస్, కామా రెవిన్యూ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామంలో ఇరు వర్గాలకు ఎలాంటి సమస్యలు లేకుండా చూడాలని బాధిత కుటుంబానికి అధికారులు అండగా ఉండాలని ఆదేశించారు.

# పంట ఉత్పత్తులకు గిడ్డంగి భరోసా కల్పించాలి

## -సీఎం చంద్రబాబుకు చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ వినతిపత్రం

## -పంట చేతికొచ్చిన వెంటనే అమ్ముకోవాల్సిన దుస్థితి నుంచి రైతులను బయటపడేయాలని విజ్ఞప్తి

## -గిడ్డంగుల్లో నిల్వ చేసిన పంట ఆధారంగా రుణాలు లభించే వ్యవస్థపై సీఎంకు వివరణ

## - సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి



కుప్పం (ప్రజాసీమ): రైతులు పండించిన పంటకు సరైన రక్షణ, నిల్వ సదుపాయం కల్పించేందుకు గిడ్డంగుల అభివృద్ధి, నియంత్రణా ప్రాధికార సంస్థ ఏర్పాటుకు సహకరించాలని చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును కోరారు. బుధవారం కుప్పం పర్యటనకు వచ్చిన ముఖ్యమంత్రిని హెలిప్యాడ్ వద్ద కలిసిన ఎంపీ ఆ మేరకు వినతిపత్రం సమర్పించారు. చిత్తూరు పార్లమెంటు పరిధిలో రైతులకు ఉపయోగపడే విధంగా ప్రమాణిత గిడ్డంగుల వ్యవస్థను ఏర్పాటు చేయాలని, రైతులు తమ పంటను భద్రంగా నిల్వ చేసుకునే అవకాశాన్ని కల్పించాలని ముఖ్యమంత్రిని కోరినట్లు ఆయన తెలిపారు. రైతు తన పంటను నమోదిత గిడ్డంగిలో నిల్వ చేస్తే దానికి రసీదు లభిస్తుందని, ఆ రసీదు ఆధారంగా బ్యాంకుల నుంచి రుణం పొందే అవకాశం ఉంటుందని సీఎంకు వివరించానన్నారు. ప్రస్తుతం రైతులు పంట కోత పూర్తయ్యాక అప్పుల ఒత్తిడి, ఖర్చుల భారం కారణంగా మార్కెట్‌లో ధరలు తక్కువగా ఉన్నప్పటికీ వెంటనే అమ్మకానికి వెళ్లాల్సి వస్తోందని ఆయన విచారం వ్యక్తం చేశారు. సరైన గిడ్డంగి వ్యవస్థ ఉంటే రైతు పంటను భద్రంగా నిల్వ చేసుకుని, మార్కెట్‌లో ధర పెరిగిన తర్వాత విక్రయించుకునే అవకాశం ఉంటుందనేది తన ఉద్దేశ్యమన్నారు. గిడ్డంగులు రైతులకు బ్యాంకు లాకర్‌లా పనిచేస్తాయని, పంటను కాపాడటమే కాకుండా రైతుకు ఆర్థిక భరోసా కూడా కల్పిస్తాయని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో శాస్త్రీయ నిల్వ సదుపాయాలు పెరిగితే మధ్యవర్తులపై ఆధారపడే పరిస్థితి తగ్గుతుందని, రైతు తన పంటకు సరైన ధర సాధించే అవకాశం పెరుగుతుందని అభిప్రాయపడ్డారు. ఈ అంశంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎంపీ చేసిన విజ్ఞప్తిపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించినట్లు సమాచారం. రైతులకు మేలు చేసే ప్రతి ప్రతిపాదనను పరిశీలిస్తామని సీఎం హామీ ఇచ్చినట్లు తెలిసింది. దీనిపై స్పందించిన ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు.

# ఎన్నికల స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్--2026 కార్యక్రమంపై అవగాహన సమావేశం



కైకలూరు, (ప్రజా సీమ): నియోజకవర్గ పరిధిలో ఎన్నికల స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్--2026 కార్యక్రమంపై అవగాహన సమావేశం నిర్వహించారు. కైకలూరు మండల తహసీల్దార్ కార్యాలయంలో ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి ఇఆర్వో సహాయక ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి ఎఇఆర్ఓ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, బూత్ లెవెల్ ఇంచార్జ్‌లు, అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్--2026 ప్రక్రియ, ఓటర్ల జాబితా సవరణలు, కొత్త ఓటర్ల నమోదు, తొలగింపులు, మార్పులు వంటి అంశాలపై అధికారులుచర్చించారు. ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని అధికారులు కోరారు. సమావేశంలో బీజేపీ నాయకులు నియోజకవర్గ ఇంచార్జ్ (బి.ఎల్.ఏ.--1) కోటప్రోలు కృష్ణ, ముదినేపల్లి మండల ఇంచార్జ్ (బి.ఎల్.ఏ.--2) బి.బి.వి. నరసింహారావు, కొల్లిపర నాగరాజు, కైకలూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కన్వీనర్ వీరమల్లు నరసింహారావు పాల్గొన్నారు.అలాగే భారతీయ జనతా పార్టీ, జనసేన పార్టీ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు మరియు సంబంధిత శాఖల అధికారులు హాజరయ్యారు.

# వడగాలుల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి -జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ

## అన్ని శాఖల జిల్లా, మండల అధికారులకు ఆదేశాలు



మచిలీపట్నం, (ప్రజా సీమ): జిల్లాలో రోజురోజుకు ఉష్ణోగ్రతలు పెరుగుతున్నహా నేపథ్యంలో వడగాలుల ప్రభావంపై అన్ని శాఖల జిల్లా, మండల స్థాయి అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డి.కే. బాలాజీ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ వివిధ శాఖల అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించి వడగాలుల నివారణ చర్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని సూచించారు.గ్రామాలు, పట్టణాల్లో ముఖ్యమైన కూడలిలో, ప్రదేశాలలో చలివేంద్రాలు ఏర్పాటు చేసి ప్రజలకు తాగునీటి సౌకర్యం కల్పించాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు వడదెబ్బ లక్షణాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు.మధ్యాహ్నం 12 గంటల నుంచి 3 గంటల వరకు అత్యవసరం అయితే తప్ప ప్రజలు బయటకు రావద్దని సూచనలు ఇవ్వాలని తెలిపారు. తప్పనిసరి పరిస్థితులలో బయటికి వస్తే తెల్లని వస్త్రాలు తేలికపాటి నూలు వస్త్రాలు, తలకు టోపీ గాని తడి చేసినా రుమాలు ధరించాలని ప్రజలకు అవగాహన కలిగించాలన్నారు. దప్పిక ఉన్నా లేకున్నా తరచూ మంచినీరు మజ్జిగ ఓఆర్ఎస్ చెరుకు రసం నిమ్మరసం వంటివి తాగి తేమశాతం ఉండేలా ప్రజలకు తెలియజేయాలన్నారు. ఉపాధి హామీ పనులు, నిర్మాణ పనులు తదితర బహిరంగ పనుల్లో పాల్గొనే కార్మికులకు తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, నీడ సదుపాయాలు కల్పించాలని సూచించారు.ముఖ్యంగా పిల్లలు వృద్ధులు గర్భిణీ స్త్రీలు అనారోగ్యంతో ఉన్నవారు ఎండలో తిరగకుండా జాగ్రత్త వహించాలని ప్రజలకు తెలియపరచాలన్నారు వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో అవసరమైన మందులు, ఐవీ ఫ్లూయిడ్స్, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఎలాంటి అత్యవసర పరిస్థితులు తలెత్తినా వెంటనే స్పందించేలా వైద్య సిబ్బంది సిద్ధంగా ఉండాలని చెప్పారు. పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, తాగునీటి సౌకర్యాలు పరిశీలించాలని సూచించారు. పశుసంవర్ధక శాఖ అధికారులు పశువులకు తాగునీరు, నీడ ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ప్రతి మండలంలో కంట్రోల్ రూములు ఏర్పాటు చేసి పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు.వడగాలులపై ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలను కచ్చితంగా అమలు చేయాలని పేర్కొన్నారు. ఈ టెలి కాన్ఫరెన్స్‌లో వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, ఆర్డీవోలు, పోలీస్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, నియోజకవర్గాలు, మండల ప్రత్యేక అధికారులు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# జై భీమ్ భవన నిర్మాణానికి ఆర్థిక సహాయం అందించిన కోటప్రోలు కృష్ణ



ముదినేపల్లి, (ప్రజా సీమ) : జై భీమ్ భవన నిర్మాణం పరిరక్షణ సంఘం ఆధ్వర్యంలో భవన నిర్మాణం దళిత సంఘం ఆధ్వర్యంలో నిర్మించేందుకు, చదువే మీకు ఆస్తి అని.పుస్తకాల ముందు తలలు వంచండి అని చెప్పినటువంటి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మాటలు స్ఫూర్తిగా యువత ఆదర్శ గా తీసుకొవాలని బి.జె.పి. నాయకులు కోటప్రోలు కోరారు.కోటప్రోలు కృష్ణ 25 వేల రూపాయలు విరాళం జై భీమ్ భవన నిర్మాణానికి తనవంతు ఆర్థిక సహాయం అందించారు. ఈ భవనం ఎంతోమంది పేద, దళిత విద్యార్థులకి ఉపయోగకరంగా ఉండాలని, అంబేద్కర్ మాటలు స్ఫూర్తిగా తీసుకుని యువకులు ఉన్నత విద్య వైపు నడవాలని,భవితరాలకు తెలియచేప్పేలా సుందరంగా,రమణీయవంతంగా ఈ జై భీమ్ భవనం నిర్మించాలని కోటప్రోలు కృష్ణ కోరారు. ఈ సందర్భంగా రాష్ట్ర మాల మహానాడు అధ్యక్షుడు సేవా బాబురావు పెద్దిరాజు కొప్పుల నాగరాజులకు విరాళం అందిస్తూ భవన నిర్మాణంలో అన్ని విధాలుగా తమవంతు సహాయ సహకారాలు అందిస్తానని చెప్పారు. నిన్న జరిగినటువంటి బి.జె.పి. ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో దళిత హక్కుల డప్పుల సభకు వచ్చినటువంటి ఎస్సీ సోదరులందరికీ కూడా కృతజ్ఞతలు తెలియచేసారు.

# శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావుని మర్యాదపూర్వకంగా కలసిన ఎక్సైజ్ సీఐ మౌలాలి

కందుకూరు, (ప్రజా సీమ) : కందుకూరు ఎక్సైజ్ నూతన సిఐగా ఐ. మౌలాలి బాధ్యతలు చేపట్టారు. అనంతరం కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయన వెంట ఎస్ఐలు రేవతి, తేజేశ్వర్ కూడా ఉన్నారు.

# ఏ 1 గ్లోబల్ అండ్ కిట్స్ ఇంజనీరింగ్ కాలేజీ వద్ద శ్రీ సాయి రామ్ టౌన్ షిప్ వెంచర్ ప్రారంభోత్సవం






మార్కాపురం, (ప్రజా సీమ) మే 20 : మార్కాపురంలో దేవరాజుగట్టు రోడ్డులోని ఏ 1 గ్లోబల్ అండ్ కిట్స్ ఇంజనీరింగ్ కాలేజీ వద్ద శ్రీ సాయి రామ్ టౌన్ షిప్ వెంచర్ ప్రారంభోత్సవంలో కార్యక్రమంలో స్థానిక శాసన సభ్యులు, గౌ. శ్రీ కందుల నారాయణ రెడ్డి గారితో కలిసి పాల్గొన్న ఒంగోలు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మరియు కనిగిరి శాసనసభ్యులు శ్రీ ముక్కు ఉగ్రనరసింహ రెడ్డి గారు, ఒంగోలు పార్లమెంట్ సభ్యులు శ్రీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి గారు, యర్రగొండపాలెం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ శ్రీ గూడూరి ఎరిక్షన్ బాబు.

# ఆరోగ్యం

## ఎండలో కొబ్బరి బొండాలు తాగుతున్నారా?

### ఇంతటి ప్రమాదకర సమస్యలు వస్తాయని తెలుసా?

ఎండాకాలం వచ్చేసింది. ఉదయం చలి, మధ్యాహ్నం ఎండలు దంచికొడుతున్నాయి. ఎండల నుంచి ఉపశమనం పొందడానికి చాలా మంది మధ్యాహ్నం కొబ్బరి బొండాలు తాగుతారు. అయితే ఎండలో కొబ్బరి బొండాలు తాగడం వలన ఎలాంటి ఉపయోగాలు ఉంటాయి?, ఎలాంటి సమస్యలు వస్తాయి అనేది మీకు ఎవరూ చెప్పి ఉండరు. ఈ స్టోరీలో మేము ఆ విషయాలన్నీ మీకోసం వివరించాము. వాటిని పూర్తిగా చదివి, పూర్తి వివరాలు తెలుసుకోండి.

**ఎండలో కొబ్బరి బొండాలు తాగడం వలన కలిగే ప్రయోజనాలు**

**శరీరానికి చల్లదనం**

ఎండలో కొబ్బరి బొండాలు తాగడం వలన శరీరానికి తక్షణ చల్లదనం అందుతుంది. అలాగే శరీరంలోని వేడిని ఇది తగ్గిస్తుంది. దీని వల్ల శరీరంలోని నీరు త్వరగా ఇంకిపోకుండా ఉంటుంది. అలాగే చాలాసేపు వరకు దాహాన్ని నివారించుకోవచ్చు.

**డీహైడ్రేషన్ బారి నుంచి రక్షిస్తుంది**

కొబ్బరి బోండాల్లో ఎలక్ట్రోలైట్స్, ఇతర ముఖ్యమైన పోషకాలు చాలా ఎక్కువగా ఉంటాయి. ఇవి శరీరానికి కావాల్సిన పోషకాలను అందిస్తుంది. అలాగే డీహైడ్రేషన్‌ను నివారిస్తుంది. అలాగే ఎండదెబ్బ తగలకుండా రక్షిస్తుంది.

జీర్ణక్రియకు మంచిది కొబ్బరి నీరు జీర్ణక్రియను మెరుగుపరచడానికి, అలాగే మలబద్ధకం సమస్యను తగ్గించడానికి సహాయపడుతుంది. జీర్ణ సంబంధిత సమస్యలతో బాధపడుతున్న వ్యక్తులు కొబ్బరి నీళ్లు తాగడం వల్ల ఆ సమస్యల నుంచి ఉపశమనం పొందొచ్చు.



రోగనిరోధక శక్తిని పెంచడం కొబ్బరి బొండాలు ఆరోగ్యానికి చాలా మంచిదని వైద్య నిపుణులు చెప్పిన విషయం తెలిసిందే. ఎందుకంటే ఇది విటమిన్లు మరియు ఖనిజాలను కలిగి ఉంటుంది. ఇవి రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడతాయి. అలాగే మనం వైరల్ ఇన్ఫెక్షన్స్ బారి నుంచి తప్పించుకోవడానికి ఉపయోగపడుతుంది. చర్మ ఆరోగ్యానికి మంచిది కొబ్బరి నీరు చర్మాన్ని తేమగా ఉంచడానికి మరియు మొటిమలను నివారించడానికి సహాయపడుతుంది. అందుకే కొబ్బరి నీళ్లు తాగడం వలన శరీరానికి కావాల్సిన తేమ అందుతుంది. అలాగే చర్మం ఆరోగ్యంగా, మృదువుగా, యవ్వనంగా కనిపిస్తుంది.

కొబ్బరి బొండాలు తాగడం వలన కలిగే సమస్యలు: అధిక చక్కెర: కొబ్బరి నీటిలో చక్కెర స్థాయిలు ఎక్కువగా ఉండే అవకాశాలు చాలా ఎక్కువగా ఉంటాయి. కాబట్టి డయాబెటిస్ ఉన్నవారు దీనిని పరిమితంగా తీసుకోవాలి. ఒకవేళ ఎక్కువగా తీసుకుంటే కొన్ని సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది. కిడ్నీ సమస్యలు: కొబ్బరి నీటిలో పొటాషియం అధికంగా ఉంటుంది, కాబట్టి కిడ్నీ సమస్యలు ఉన్నవారు దీనిని ఎక్కువగా తీసుకోకూడదు. ఇందులోని పొటాషియం కారణంగా ఆ సమస్యలు ఎక్కువయ్యే అవకాశాలు ఉంటాయి. కొబ్బరి నీటికి కొంతమందికి అలెర్జీ ప్రతిచర్యలు ఉండవచ్చు. అందుకే కొబ్బరి నీరు అంటే అలర్జీ ఉన్న వ్యక్తులు వాటి జోలికి వెళ్లకపోవడమే మంచిది.

## వెల్లుల్లి పులుసు

ఇప్పుడైతే అన్నంలో కూడా టమాటో సాస్ వేసుకొని తినేస్తున్నారు. దీంతోపాటు రకరకాల ఫ్యాన్సీ, ఫ్యాన్సీ వంటలు చేసుకొని తింటున్నారు. దీని కారణంగా అనారోగ్యం పాలవడంతో పాటు శరీరానికి ఎలాంటి పోషకాలు అందడం లేదు. కానీ మన పూర్వీకులు చాలా ఆరోగ్యవంతమైన ఆహారాన్ని తీసుకునే వారు. అందులో ఒకటే వెల్లుల్లి పులుసు. దీనిని చింతపండు పులుసు మాదిరిగానే చేసుకుంటారు. ఇది చాలా రుచికరంగా ఉంటుంది. అలాగే ఆరోగ్యానికి చాలా మంచిది. ఈ వెల్లుల్లి పులుసును ఎలా చేసుకోవాలి? దానికి కావాల్సిన పదార్థాలు ఏంటి? అనేది ఈ స్టోరీలో వివరించాము. పూర్తిగా చదివి మీరు కూడా ట్రై చేయండి.

వెల్లుల్లి పులుసు తయారీకి కావలసిన పదార్థాలు: చింతపండు – 50 గ్రాములు వెల్లుల్లి రెబ్బలు – 10–15 ఉల్లిపాయ – 1 (చిన్నది) పచ్చిమిర్చి – 2–3 (మీ రుచికి తగినట్లు) కరివేపాకు – 2 రెబ్బలు ఆవాలు – 1/2 టీస్పూన్ మెంతులు – 1/4 టీస్పూన్ ఇంగువ – చిటికెడు పసుపు – 1/2 టీస్పూన్ కారం పొడి – 1 టీస్పూన్ (మీ రుచికి తగినట్లు) ధనియాల పొడి – 1 టీస్పూన్ ఉప్పు – రుచికి తగినంత నూనె – వేయించడానికి సరిపడా

వెల్లుల్లి పులుసు తయారీ విధానం: ముందుగా చింతపండును వేడి నీటిలో నానబెట్టి, గుజ్జు తీసుకొని పక్కన పెట్టుకోవాలి. ఇప్పుడు ఒక పాన్‌లో నూనె వేసి, ఆవాలు, మెంతులు మరియు ఇంగువ వేయాలి వేసుకొని వేయించుకోవాలి. తర్వాత కరివేపాకు, పచ్చిమిర్చి మరియు



ఉల్లిపాయ ముక్కలు వేసి బాగా వేయించుకోవాలి. ఆ తరువాత ఆ మిశ్రమంలో వెల్లుల్లి రెబ్బలను కూడా వేసి కొద్దిసేపు వేయించుకోవాలి. ఇప్పుడు చింతపండు పులుసు, పసుపు, కారం పొడి, ధనియాల పొడి మరియు ఉప్పు వేసి బాగా కలపాలి. అనంతరం పులుసును కాసేపు ఉడకనివ్వాలి, అది చిక్కబడే వరకు అలానే ఉడకనివ్వాలి. చివరగా కొత్తిమీర తరుగు వేసి దించుకుంటే ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే, మన పూర్వీకుల స్టైల్‌లో వెల్లుల్లి పులుసు సిద్ధమైనట్లే.

## మన పూర్వీకులు చేసుకునే ఎండు రొయ్యల కారంపొడి



చాలా మందికి రొయ్యలు అంటే ఇష్టం ఉంటుంది. రొయ్యలతో చేసుకునే వంటలు ఏవైనా చాలా అద్భుతంగా ఉంటుంది. రొయ్య వేపుడు, రొయ్యల పులుసు, రొయ్యల కూర తినడానికి చాలా అద్భుతంగా ఉంటుంది. ఒక్కసారి రొయ్య తింటే ఆ రుచి మళ్ళీ జన్మలో మర్చిపోరు. అంతటి రుచి ఉన్న ఆ రొయ్యలతో కారం పొడి చేసుకుంటారు. దీనిని వేడి వేడి అన్నంలో కలుపుకొని తింటే ఆ రుచి జన్మలో మర్చిపోలేరు. అయితే ఈ ఎండు రొయ్యలతో కారంపొడి ఎలా చేసుకోవాలి? దానికి కావాల్సిన పదార్థాలు ఏంటి అనేది ఈ స్టోరీలో తెలుసుకుందాం. ఎండు రొయ్యల కారంపొడి తయారీకి పదార్థాలు: ఎండు రొయ్యలు – 1 కప్పు ఎండు మిరపకాయలు – 10–15 (మీ రుచికి తగినట్లు) ధనియాలు – 2 టేబుల్ స్పూన్లు జీలకర్ర – 1 టేబుల్ స్పూన్ వెల్లుల్లి రెబ్బలు – 5–6 చింతపండు – చిన్న ముక్క ఉప్పు – రుచికి తగినంత నూనె – వేయించడానికి సరిపడా

తయారీ విధానం: ముందుగా ఎండు రొయ్యలను శుభ్రంగా కడిగి, నీరు లేకుండా ఆరబెట్టాలి. ఒక పాన్‌లో కొద్దిగా నూనె వేసి, ఎండు రొయ్యలను దోరగా వేయించుకోవాలి. ఇప్పుడు అదే పాన్‌లో ధనియాలు, జీలకర్ర, ఎండు మిరపకాయలు, వెల్లుల్లి రెబ్బలను కూడా వేయించుకోవాలి. వేయించుకున్న పదార్థాలన్నిటిని చల్లారనివ్వాలి. చల్లారిన తర్వాత, మిక్సీ జార్‌లో వేయించుకున్న పదార్థాలు, చింతపండు, ఉప్పు వేసి మెత్తగా పొడి చేసుకోవాలి. అవసరమైతే కొద్దిగా నీరు చేర్చి మెత్తటి పేస్ట్‌లా చేసుకోవచ్చు. ఈ కారంపొడిని వేడి వేడి అన్నంతో నెయ్యి వేసుకుని తింటే చాలా రుచిగా ఉంటుంది.

## పేదవాడి అమృతం..



ఎండాకాలం దాదాపుగా వచ్చేస్తుంది. సమ్మర్ లో వేడి తాపాన్ని తట్టుకునేందుకు చాలామంది కూల్ డ్రింక్స్ ఎక్కువగా తాగుతుంటారు. అయితే దీని వల్ల అనారోగ్యాలకు గురయ్యే వాళ్ల సంఖ్య కూడా పెరుగుతుంది. కాబట్టి మన పూర్వీకుల మాదిరిగా పున్నీళ్లను హాయిగా సమ్మర్ లో ఆస్వాదిస్తే ఆ టేస్ట్ కి స్వర్గంకనబడతది. పున్నీళ్లను అన్నంలో కలిపి తిన్నా, కూల్ డ్రింక్ లా ఎలా తీసుకున్నా అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. పున్నీళ్ల అన్నం తినడం వల్ల బాడీలో ఎండ తాపాన్ని తగ్గిస్తుంది, వడదెబ్బ తగలకుండా చూస్తుంది. శరీరంలోని వేడిని తర్వగా తగ్గించే పాతకాలం నాటిపున్నీళ్లని ఎలా చేసుకోవాలి, దీని తయారీకి కావాల్సిన పదార్థాలు ఏంటో ఇక్కడ చూడండి.

పున్నీళ్ల తయారీకి కావాల్సిన పదార్థాలు –గంజినీళ్లు –వాటర్ –ఉప్పు –మిగిలిన చద్దన్నం –ఉల్లిపాయ –పచ్చిమిర్చి –ఊరగాయ. పున్నీళ్ల తయారీ విధానం –ముందుగా అన్నాన్ని గంజి వార్చుకునేలాగా వండుకోవాలి. –గంజినీళ్లను ఓ గిన్నెలోకి వంపుకొని పక్కనపెట్టుకొని పూర్తిగా చల్లారనివ్వాలి. –చల్లారిన తర్వాత గంజికి పట్టే మీగడను తీసివేయాలి. –ఇప్పుడు ఆ గంజిలో 1 గ్లాస్ వాటర్ పోసి మూత పెట్టి కదిలించకుండా 3 రోజులు పక్కన పెట్టేయాలి. –3 రోజుల తర్వాత మూత తీసి చూస్తే గంజి అడుగకు వెళ్లి పైకి తేరుకున్న వాటర్ నే పున్నీళ్లు అంటారు. అడుగున ఉన్న వాన్ని మడ్డి అంటారు దాన్ని వాడుకోకూడదు. పున్నీళ్లను మరో గిన్నెలోకి మెల్లిగా వంపుకోవాలి. –పున్నీళ్లలో రుచికి సరిపడా ఉప్పు వేసుకొని దాన్ని ఆస్వాదించడమే. –అలాగే ఇంట్లో మిగిలిపోయిన అన్నాన్ని కూడా పున్నీళ్లలో వేసి రాత్రంతా ఉంచితే తెల్లవారిన తర్వాత దాన్ని మజ్జిగన్నం తిన్నట్లు తినేయడమే. ఉల్లిపాయ పర్చిమిర్చి లేదా ఊరగాయతో నంజుకుంటూ తినవచ్చు.

## పాత కాలం నాటి పుల్లట్టు

పుల్లట్టు పేరు ఎప్పుడైనా విన్నారా? పూర్వం పల్లెటూర్లలో షాపులలో రూపాయికి నాలుగు పుల్లట్లు ఇస్తుండేవాళ్లు. చాలా చాలా టేస్టీగా ఈ పుల్లట్లు తింటూ ఉంటే ఎన్నైనా అలా పోతూ ఉంటాయి. ప్రస్తుతం సిటీల్లో రోడ్డు పక్కన బండ్లమీద కూడా పుల్లట్లు అమ్ముతున్నారు. ఈ పాతకాలం నాటి పుల్లట్టుని మీరు కూడా మీ ఇంట్లో చేయాలనుకుంటే చాలా సింపుల్ గా చేసుకోవచ్చు. పుల్లట్టు తయారీకి కావాల్సిన పదార్థాలు, తయారీ విధానం ఇక్కడ చూడండి.

పుల్లట్టు తయారీకి కావాల్సిన పదార్థాలు –రేషన్ బియ్యం –పెరుగు –మజ్జిగ –ఉప్పు –జీలకర్ర

పుల్లట్టు తయారీ విధానం –ముందుగా రెండు కప్పుల రేషన్ బియ్యాన్ని శుభ్రంగా కడిగి అందులో 1 కప్పు పెరుగు,అరకప్పు నీళ్లు పోసి బాగా కలిపి కనీసం 3 గంటలు నానబెట్టాలి. –తర్వాత ఈ మొత్తాన్ని మిక్సీ గిన్నెలో వేసి గ్రైండ్ చేసి పిండిని ఓ గిన్నెలో వేసుకోవాలి. పిండి దోశ పిండి కన్నా ఇంకా కొంచెం పలుచగానే ఉండాలి.

–ఇప్పుడు పిండిలో కొంచెం నీళ్లు, రుచికి సరిపడా ఉప్పు, 1 స్పూన్ జీలకర్ర వేసి కలిపి మూతపెట్టి 1 గంటసేపు పక్కనపెట్టుకోండి.

–తర్వాత పిండి పులుస్తుంది. అప్పుడు పెనం మీద దోశలుగా వేసుకోవడమే. అంతే పుల్లట్టు రెడీ. ఒక్క చుక్క ఆయిల్ కూడా వేయకుండానే మందంగా దోశెలు పోసుకోవచ్చు.



# సినిమా న్యూస్



## మినీ స్కర్ట్ లో హీట్ పుట్టించిన కృతి సనన్!



బాలీవుడ్ బ్యూటీగా, సినీ ప్రేక్షకుల క్రష్ గా భారీ పాపులారిటీ సొంతం చేసుకున్న కృతి సనన్ గురించి పరిచయాలు ప్రత్యేకంగా అవసరం లేదు. అందం, అభినయంతో, నటనతో ఆకట్టుకుంటున్న ఈ చిన్నది ప్రస్తుతం బాలీవుడ్ లోనే సినిమాలు చేస్తూ బిజీగా మారిపోయింది. అందులో భాగంగానే కాక్ టెయిల్ 2 సినిమాలో రష్మిక మందన్న తో పాటు మరో హీరోయిన్గా నటించిన ఈ ముద్దుగుమ్మ.. ఈ సినిమా విడుదల తేదీ దగ్గర పడుతున్న నేపథ్యంలో ఇటు సోషల్ మీడియాలో యాక్టివ్ అయిపోయింది. అందులో భాగంగానే భిన్నమైన వస్త్రాలు ధరించి తన ఫ్యాషన్ లుక్ తో అభిమానులను ఆకట్టుకోవడమే కాకుండా తన సినిమా ప్రమోషన్స్ ను కూడా ఈ విధంగా చేపట్టింది.

మినీ స్కర్ట్ లో కృతి అందాలు..

అలా ఈ మధ్యకాలంలో సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటున్న కృతి సనన్ తాజాగా మినీ స్కర్ట్ ధరించి ఆకట్టుకుంది . వైట్ కలర్ స్లీవ్ లెస్ క్రాప్ టాప్ ధరించిన ఈమె దీనికి కాంబినేషన్లో ఫ్లవర్స్ తో డిజైన్ చేసిన మినీ స్కర్ట్ ధరించి హీట్ పుట్టిస్తోంది. ముఖ్యంగా ఫోటోలకు ఫోజులిచ్చిన తీరు, ఆమె చూపులకు అభిమానులు ఫిదా అవ్వడమే కాకుండా ఇప్పటివరకు ఈమె చేసిన ఫోటో గ్యాలరీలన్నింటికీ ఇది కాస్త భిన్నం అంటూ నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. జుట్టును వేవ్స్ రూపంలో వదిలేసిన ఈమె సింపుల్ చైన్ తో నెక్ ను ఫుల్ ఫిల్ చేసింది. మొత్తానికి అయితే తన సినిమా ప్రమోషన్స్ లో భాగంగా ఇలా మినీ స్కర్ట్ లో అందాలు ఆరబోస్తూ ప్రేక్షకులను ఆకట్టుకునే ప్రయత్నం చేసింది కృతి సనన్.

సినిమా సాంగ్ రిలీజ్ ఈవెంట్లో హొయలు..

విషయంలోకి వెళ్తే.. ఇటీవల కాక్ టెయిల్ 2 నుండి ఇటీవల "ఆగ్ తో కాఫీ లగ్నే వాలీ హై" అనే పాటను త్వరలో రిలీజ్ చేయబోతున్నారు. ఈ మేరకు ఒక ఈవెంట్ నిర్వహించగా అందులో ఈ లుక్కులో దర్శనమిచ్చి ఆకట్టుకుంది.. పైగా ఈ ఫోటోలు ప్రస్తుతం ఇన్స్టాగ్రామ్ వేదికగా షేర్ చేయడంతో అభిమానులు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. 2012లో విడుదలై బాలీవుడ్లో మంచి ప్రేక్షక ఆదరణ పొందిన కాక్ టెయిల్ చిత్రానికి సీక్వెల్ గా ఈ చిత్రాన్ని రిలీజ్ చేస్తున్నారు.

షాహిద్ కపూర్ హీరోగా వస్తున్న ఈ చిత్రంలో కృతి సనన్ తో పాటు రష్మిక మందన్న కూడా ప్రధాన పాత్ర పోషిస్తుంది. హోమి అడజానియా దర్శకత్వంలో వస్తున్న ఈ సినిమా స్నేహం, ప్రేమ, ఆధునిక సంబంధాల భావోద్వేగాల కలయికలో జూన్ 19వ తేదీన ప్రేక్షకుల ముందుకు రానుంది. అటు ముంబైలో వరుస ప్రమోషనల్ కార్యక్రమాలను చేపడుతూ సినిమాను ఆడియన్స్ లోకి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నారు చిత్ర బృందం.

## పెద్దికి లైన్ క్లియర్!..



టాలీవుడ్ లో గత కొన్ని రోజులుగా థియేటర్ల పర్సంటేజీ విధానం చుట్టూ జరుగుతున్న చర్చలు కొత్త మలుపు తిరిగాయి. ముఖ్యంగా పెద్ది సినిమా విడుదలకు ఎలాంటి అడ్డంకులు లేవంటూ సోషల్ మీడియాలో వైరల్ అయిన ఓ ప్రెస్ నోట్ ఇప్పుడు మరింత గందరగోళానికి దారి తీసింది. తెలుగు ఫిల్మ్ ఛాంబర్ పేరుతో బయటకు వచ్చిన ఆ నోట్ పై ఛాంబర్ అధ్యక్షుడు దగ్గుబాటి సురేష్ బాబు స్పందించడం ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. ఎక్స్ లో వైరల్ అయిన ఆ ప్రెస్ నోట్ లో పెద్ది మూవీ రిలీజ్ కు నిర్మాతలు, డిస్ట్రిబ్యూటర్లు, ఎగ్జిబిటర్ల మధ్య ఉన్న సమస్యలు పరిష్కారమయ్యాయని పేర్కొన్నారు.

అంతేకాదు.. సింగిల్ స్క్రీన్ థియేటర్లలో పర్సంటేజీ విధానం అమలు, టికెట్ రేట్ల పెంపు, ప్రీమియర్ షోల రేట్లు వంటి కీలక అంశాలపై కూడా నిర్ణయాలు తీసుకున్నట్లు అందులో వివరించారు. దీంతో ఇండస్ట్రీలో చాలా మంది నిజంగానే ఛాంబర్ ఒక నిర్ణయానికి వచ్చిందని భావించారు. కానీ ఆ వ్యవహారానికి అసలు ట్విస్ట్ ఇచ్చింది సురేష్ బాబు రెస్పాన్స్. ఛాంబర్ నుంచి అధికారికంగా ఎలాంటి ప్రెస్నోట్ విడుదల కాలేదని, వైరల్ అవుతున్న నోట్ ఫేక్ అని ఆయన స్పష్టం చేశారు. ముఖ్యంగా సింగిల్ స్క్రీన్లలో పర్సంటేజీ విధానంపై ఇంకా ఎలాంటి తుది నిర్ణయం తీసుకోలేదని చెప్పడం ఇప్పుడు మరిన్ని అనుమానాలకు తావిస్తోంది. ఇటీవల నిర్మాతలు, ఎగ్జిబిటర్ల మధ్య అద్దె విధానమా? లేక పర్సంటేజీ విధానమా? అన్న అంశంపై తీవ్ర చర్చలు జరుగుతున్నాయి. చిన్న సినిమాల నుంచి భారీ బడ్జెట్ చిత్రాల వరకు ఆ అంశం ప్రభావం చూపే అవకాశం ఉండటంతో ఇండస్ట్రీ పెద్దలు ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేశారు. ఆ కమిటీ ఇప్పటికే రెండుసార్లు సమావేశమైంది. అయితే సోమవారం ఫిల్మ్ ఛాంబర్ లో జరిగిన సమావేశంలో సభ్యుల మధ్య వాగ్వాదం జరిగినట్లు వార్తలు వచ్చాయి. ప్రత్యేకంగా పెద్ది చిత్రాన్ని అద్దె విధానంలో ప్రదర్శించలేమని కొందరు ఎగ్జిబిటర్లు చెప్పినట్లు ప్రచారం జరిగింది. మరోవైపు నిర్మాతల వర్గం పర్సంటేజీ విధానం వైపు మొగ్గు చూపుతున్నట్టు సమాచారం. ఇలాంటి సమయంలోనే ఛాంబర్ లెటర్ హెడ్ పై సురేష్ బాబు సంతకం లేకుండా ఓ ప్రెస్ నోట్ బయటకు రావడం గమనార్హం.. వైరల్ నోట్ లో ఏపీ, తెలంగాణలో టికెట్ రేట్లు పెంచితే అదనంగా 7.5 శాతం వాటా చెల్లించాలనే ప్రతిపాదన కూడా కనిపించింది.

ఒకప్పుడు టాలీవుడ్ లో స్టార్ హీరో సినిమా అనగానే హీరోయిన్ గా కొందరి పేర్లు ఫిక్స్ అన్నట్టే ఉండేది. ఒక దశలో దర్శకనిర్మాతలకు లక్కీ ఛార్మ్ లా మారిన కొందరు హీరోయిన్లు ఇప్పుడు తెలుగు తెరపై అరుదుగా కనిపిస్తుండటం ఆసక్తికర చర్చకు దారితీస్తోంది. కొత్త హీరోయిన్ల ఎంట్రీ, పాన్ ఇండియా ట్రెండ్, వరుస ఫ్లాపులు వారి కెరీర్ గ్రాఫ్ ను మార్చేశాయనే అభిప్రాయం వినిపిస్తోంది.

ఇప్పుడు ఆ చర్చలో ఎక్కువగా వినిపిస్తున్న పేర్లు కీర్తి సురేష్, పూజా హెగ్డే, కృతి శెట్టి. ముందుగా కీర్తి సురేష్ విషయానికి వస్తే.. నటనకు ప్రాధాన్యత ఉన్న పాత్రలతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. ముఖ్యంగా మహానటి తర్వాత ఆమె రేంజ్ జాతీయ స్థాయికి వెళ్ళిపోయింది. ఆ సినిమా తర్వాత తెలుగులో మరింత బిజీ అవుతారని భావించినా.. పలు ప్రాజెక్టులు ఆశించిన ఫలితాలను ఇవ్వలేదు. దీంతో కమర్షియల్ రేసులో ఆమె స్పీడ్ తగ్గింది. ప్రస్తుతం తమిళ, హిందీ సినిమాలపై కీర్తి ఎక్కువగా ఫోకస్ పెట్టినట్లు తెలుస్తోంది. అయినప్పటికీ స్ట్రాంగ్ స్టోరీ, మంచి పాత్ర దొరికితే టాలీవుడ్ లో ఆమె మళ్లీ గ్రాండ్ కంబ్యాక్ ఇవ్వగలదనే నమ్మకం అభిమానుల్లో ఉంది.

కృతి శెట్టి పరిస్థితి మరింత ఆసక్తికరంగా మారింది. ఉప్పెన సినిమాతో వచ్చిన భారీ క్రేజ్ ఆమెను ఒక్కసారిగా స్టార్ డమ్ కు తీసుకెళ్లింది. వరుస అవకాశాలు, యూత్ లో ఫాలోయింగ్ వల్ల కెరీర్ జెట్ స్పీడ్ లో వెళ్లింది. కానీ అదే వేగంతో వచ్చిన ఫ్లాపులు కెరీర్ పై ప్రభావం చూపించాయి. ముఖ్యంగా కథల ఎంపికలో పొరపాట్లు ఆమెకు మైనస్ అయ్యాయి. ప్రస్తుతం తమిళం, మలయాళ సినిమాల్లో

## బ్యూటీల స్ట్రాంగ్ రీఎంట్రీ కష్టం కాదు.. కానీ..

అవకాశాలు అందుకుంటున్న కృతి.. అక్కడ మంచి హిట్ సాధిస్తే తిరిగి తెలుగులో అవకాశాలు పెరిగే ఛాన్స్ ఉందని టాక్ వినిపిస్తోంది.

ఇప్పుడున్న పరిస్థితుల్లో దర్శక నిర్మాతలు కొత్త ఫేస్ ల వైపు ఎక్కువగా మొగ్గు చూపుతున్నారనే చర్చ సాగుతోంది. పాన్ ఇండియా మార్కెట్ పెరగడం, సోషల్ మీడియాలో కొత్త హీరోయిన్లకు భారీ రీచ్ రావడం వల్ల ఫోకస్ మారిపోయిందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. అయితే స్టార్ డమ్ అనేది ఒక్క ఫ్లాప్ తో ఎండ్ అవ్వదు. నటన, గ్లామర్, ఫ్యాన్ బేస్.. వారికి ఇప్పటికీ మంచి గుర్తింపు ఉంది. ఒక సాలిడ్ హిట్ పడితే మళ్లీ టాలీవుడ్ లో అదే క్రేజ్ తో రీఎంట్రీ ఇవ్వడం పెద్ద కష్టం కాదనే అభిప్రాయం గట్టిగా వినిపిస్తోంది. కానీ సరైన మూవీ మాత్రం పడాలి.







## మహేష్- ప్రభాస్ బాటలో నిఖిల్ ఏం చేసాడంటే?





ప్రపంచవ్యాప్తంగా అన్ని మార్కెట్లను కబ్జా చేస్తున్న హాలీవుడ్ కి.. మన టాలీవుడ్కు మధ్య అనుబంధం రోజురోజుకూ బలపడుతోంది. ముఖ్యంగా తెలుగు ప్రేక్షకులు హాలీవుడ్ చిత్రాలను ఎంతగానో ఆదరిస్తుండటంతో అక్కడి పెద్ద పెద్ద నిర్మాణ సంస్థలు తమ సినిమాలను తెలుగులో అత్యంత ప్రతిష్టాత్మకంగా డబ్బింగ్ చేసి విడుదల చేస్తున్నాయి. ఈ క్రమంలోనే మన స్టార్ హీరోల క్రేజ్ ను ఉపయోగించుకుని పాత్రలకు మరింత వెయిట్ తెచ్చే ప్రయత్నం జరుగుతోంది. గతంలో అనేకమంది తెలుగు హీరోలు హాలీవుడ్ సినిమాల తెలుగు వెర్షన్లకు తమ గాత్రాన్ని (వాయిస్ ఓవర్) అందించి అలరించగా.. ఇప్పుడు ఆ అరుదైన మైలురాయిని అందుకోవడానికి యంగ్ హీరో నిఖిల్ సిద్ధార్థ్ సిద్ధమయ్యారు. ప్రతిష్టాత్మక హాలీవుడ్ చిత్రం -హీ-మ్యాన్ అండ్ ది మాస్టర్స్ ఆఫ్ ది యూనివర్స్- లోని ప్రధాన పాత్రకు నిఖిల్ తెలుగు డబ్బింగ్ చెప్పడం టాలీవుడ్లో హాట్ టాపిక్గా మారింది.

గత చరిత్రను ఒకసారి పరిశీలిస్తే.. టాలీవుడ్ టాప్ హీరోలు హాలీవుడ్ చిత్రాల డబ్బింగ్లో సరికొత్త ట్రెండ్ సృష్టించారు. -ది లయన్ కింగ్- చిత్రంలో ముఫాసా పాత్రకు టాలీవుడ్ సీనియర్ నటుడు జగపతి బాబు, సింబా పాత్రకు నేచురల్ స్టార్ నాని వాయిస్ ఇచ్చి మెప్పించారు. అలాగే మార్వెల్ బ్లాక్బస్టర్ చిత్రం -అవెంజర్స్: ఇన్ఫినిటీ వార్-, -ఎండ్గేమ్- చిత్రాలలో శక్తివంతమైన విలన్ -థానోస్- పాత్రకు దగ్గుబాటి రానా చెప్పిన డబ్బింగ్ థియేటర్లలో పూనకాలు తెప్పించింది. అంతకంటే ముందు హాలీవుడ్ విజువల్ వండర్ -అవతార్-మొదటి భాగంలో హీరో పాత్రకు యంగ్ రెబెల్ స్టార్ ప్రభాస్ తెలుగు వాయిస్ అందించగా, -స్పైడర్మ్యాన్- చిత్రానికి సూపర్ స్టార్ మహేష్ బాబు వాయిస్ ఓవర్ ఇచ్చి రికార్డు సృష్టించారు.

Published BY B Ramasubba Reddy, PRINTED AT VSAR PUBLICATIONS, DOOR NO. 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002, PUBLISHED AT 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002 EDITOR: B Ramasubba Reddy, RNI NO: APTEL/26/A0819, Cell: 9515583664 Email: svscollegerjpt@gmail.com. Owner: Vasantha Lakshmi Narasamma